PLATINUM JUBILEE YEAR

Visit Internet Edition @ www.jaminryot.com

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు

జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

జమీన్‌రైతు

సంపుటి : 76 సంచిక :25 24.6.2005 శుక్రవారం 12పేజీలు విడిపత్రి: రూ.3.00

డి.ఆర్.ఉత్తమలో విందుల పసందు

♦ బర్త్‌డే పార్టీలు, ఎంగేజ్‌మెంటు ఫంక్షన్లు, వివాహాలు తదితర శుభకార్యాలకు, కార్పొరేట్ మీటింగులు, సెమినార్లు, గెట్ టుగేదర్లు మరియు కాన్ఫరెన్స్‌లకు అత్యాధునిక వసతులతో , అన్ని హంగులతో బేంక్వెట్ హాల్స్ (అన్ని రకముల ఎల్క్ట్రానిక్ - సౌండ్, మ్యూజిక్, వీడియో పరికరములతో సహా)

♦ ప్రతి రోజూ వివిధ రకాల వెజ్&నాన్‌వెజ్ స్పెషల్ బఫే లంచ్ రూ.160/-లకే

మరిన్ని వసతులతో మీకు స్వాగతం పలికే

మీ డి.ఆర్.ఉత్తమ ☆ ☆ ☆ హోటల్

DR UTTHAMA HOTEL

23/976, Dhandayudha Puram, Nellore - 3. Phones : 2317777 - 10 Lines

డిజిపి స్వరణ్‌జిత్‌సేన్ పన్నిన పద్మవ్యూహంతో...


నక్సలైట్లకు కష్టకాలం!

రాష్ట్రంలో నక్సలైట్ సంస్థలు తీవ్రమైన అస్థిత్వ సంక్షోభంలో పడిపోయాయి. నాలుగు నెలల క్రితం ప్రభుత్వంతో చర్చల ప్రక్రియ వల్ల వుధృతంగా కన్పించింది - వారి ప్రభావం. పత్రికలలో విశేష ప్రచారం, ప్రతినిధులైన వరవరరావు, గద్దర్



వంటివారు ప్రభుత్వాన్ని శాసించే స్థాయిలో వ్యవహరించడం, చర్చల వల్ల కల్గిన సానుకూలతను ఆధారం చేసుకుని విస్తృతంగా జరిపిన కొత్త క్యాడర్ రిక్రూట్‌మెంట్, ఆర్కే వంటి నేతలు తరచూ పత్రికలకు ఇంటర్వ్యూలు ఇస్తూ తమ ప్రభావాన్ని చాటుకోవడం, నల్లమల అడవులలో దొరికిపోయిన ఆర్కేను పోలీసు పిడికిలి నుంచి తప్పించడంలో వారి ప్రతినిధులు చూపిన చాకచక్యం, నేరుగా హోంమంత్రి పేషీలో కూర్చొని బెదరింపు ధోరణిలో మాట్లాడగలగడం వంటి పరిణామాలు రాష్ట్రంలో నక్సల్ వ్యవస్థను బలోపేతం చేశాయి. పోలీసులు కూడా ఆత్మ స్థైర్యాన్ని కోల్పోయినట్లు కన్పించారు. కానీ నాలుగు నెలలలోనే పరిస్థితి పూర్తిగా మారిపోయింది.

హోంమంత్రి, ఇతర ప్రభుత్వాధిపతులు ఒక ప్రక్క తెలంగాణా ప్రాంత మంత్రులు, ఎమ్మెల్యేలు మరొక ప్రక్క ఎంత నివారించినా విన్పించుకోకుండా నక్సలైట్ల విషయంలో డిజిపి స్వరణ్‌జిత్‌సేన్ తీసుకున్న నిర్ణయాలు నక్సలైట్లను తీంతారు చేశాయి. చర్చల జోలి తనది కాదని; శాంతి భద్రతల పరిస్థితి అదుపు చేయడం మాత్రమే తన కర్తవ్యమని బహిరంగంగా ప్రకటించి మరీ నక్సల్స్‌పై యుద్ధం మొదలు పెట్టారాయన. డిజిపిగా స్వరణ్ జిత్‌సేన్ అంత కఠినంగా, కర్కశంగా ప్రవర్తించగలడని ఎవరూ ఊహించలేదు. ఆయన సమర్థత మీద గతంలో ఏ సాధ్యశ్యమూ లేకపోవడమే అందుకు కారణం కావచ్చు. పైపెచ్చు, ఆయన భార్య అనితా సేన్ చిన్న పిల్లల కేసులో ఆయన పట్ల ఇటు జనంలో, అటు పోలీసు అధికారులలో కూడా ఒకరకం చిన్నచూపు వుండింది. డిజిపిగా ఆయన నియామకం ఢిల్లీ




సిఫార్సు మీద జరిగింది అన్న ప్రచారం కూడా వుండడంతో; ఆ పదవిలో ఆయన రాణింపు పైన ఎవరికీ ఎటువంటి ఆశలు, అంచనాలు లేకుండా పోయాయి.

కానీ ఈ నాలుగైదు నెలలలో స్వరణ్‌జిత్‌సేన్ తన ప్రతిభను, సమర్థతను తన చర్యలతో నిరూపించుకున్నాడు. సాధారణంగా నక్సల్స్ పట్ల సాధారణ ప్రజలలో కంటే వున్నతాధికారులు, హోం మంత్రి స్థాయి నేతలలో భయం అధికంగా వుంటుంది. తమ కుటుంబ సభ్యుల ప్రాణాలు, తమ ఆస్తులకు ప్రమాదం వస్తుందన్నది వారి భయం. అందువల్లనే హోంమంత్రిత్వం ఇస్తానంటే చాలా మంది తమకు హోం శాఖ వద్దంటే వద్దని మారాం చేస్తుంటారు. డిజిపిలుగా వచ్చే వారు కూడా సాధ్యమైనంత వరకు నక్సలైట్ల విషయంలో తమ స్వంత నిర్ణయాలు లేకుండా చూసుకుంటూ వుంటారు. అయితే స్వరణ్‌జిత్‌సేన్ మాత్రం అందుకు భిన్నంగా నక్సలైట్ల అంశాన్ని తన స్వంత ప్రతిష్టగా తీసుకున్నాడు. ఆయన నిర్ణయాలను నియంత్రించడానికి ఎంతో మంది ప్రయత్నాలు చేసినమాట వాస్తవం. నక్సలైట్ల ప్రతినిధులే కాక, కొందరు ఎమ్మెల్యేలు, తెలంగాణా రాజకీయవాదులు, టిఆర్ఎస్ నేతలు, డిజిపి మీద పలు

తరువ 7వ పేజీలో

వైఎస్, కెకెల మధ్య విభేదాల నిప్పు

పిసిసి అధ్యక్షుడు కేశవరావు, ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డిల మధ్య విభేదాల నిప్పు మెల్లమెల్లగా రాజుకుంటున్నది. కేశవరావును పిసిసి అధ్యక్షుడిగా




నియమించ చేయడంలో వైఎస్ పాత్ర చాలా వుంది. తన మనిషిగా వుంటాడనే ఉద్దేశంతో ఢిల్లీలో ఆ సిఫార్సు చేశాడు వైఎస్. అయితే కేశవరావు తత్వం తెలిసిన వారు ఆయన ఒకరి మనిషిగా వుంటాడని భావించలేరు. స్వతహాగా ఆవేశ పరుడాయన; ఉన్నత విద్యావంతుడు; ఇప్పటికీ సందు దొరికితే ఏదో ఒక పుస్తకం చదవడం ఆయన హాబీ. రాజకీయ సిద్ధాంతాలు ఔపోసన పట్టిన వాడు. వాటన్నిటి వల్ల సహజంగానే ఆయనకు స్వతంత్ర పోకడలు

> ప్రభుత్వంలోనే కాక, పార్టీలో కూడా తన పట్టు, ముద్ర స్పష్టంగా వుండాలన్నది వైఎస్ సంకల్పం. పిసిసి తన కార్యస్థానం కాబట్టి అది పూర్తిగా తన అదుపాజ్ఞలలో వుండాలన్నది కేశవరావు కోరిక.

అలవాటైనాయి. అందువల్ల వైఎస్‌కే కాదు, ఎవరి జేబులోను వుండడానికి ఇష్టపడడు. తన వ్యక్తిత్వాన్ని చాటుకోవడం కోసమే ఆయన రాష్ట్రంలో శాంతి యాత్ర చేపట్టాడు. కేశవరావు రాజకీయ మేధావే కానీ, రాజకీయ నాయకుడు కాదు. ఒక్క హైదరాబాద్‌లో తప్ప మరెక్కడా ఆయనకు అనుచరగణం లేదు. ఈ లోపం శాంతియాత్రలో కొట్టొచ్చినట్లు కన్పడింది. కేశవరావు శాంతి యాత్రతో జిల్లాలకు వెళ్లడం వైఎస్‌కు ఇష్టం లేదు. ఆయన మనసు కనిపెట్టిన ఎమ్మెల్యేలు శాంతియాత్రకు ఒకరకంగా సహాయ నిరాకరణ చేశారు. లాంఛన ప్రాయంగా తాము పాల్గొనడం తప్ప, తమ మందీ మార్బలాలను తరలించి, యాత్రను సఫలం చేయడానికి ఎంతమాత్రం కృషి జరపలేదు వారు. వైఎస్ సూచన మేరకే ఇది జరిగిందన్న అసంతృప్తి కేశవరావులో బలంగా ఏర్పడి వుంది.

దేవాలయ భూముల కుంభకోణంలో మంత్రి సత్యనారాయణరావు తన పేరును అనవసరంగా వీధుల్లోకి లాగినప్పుడు, ముఖ్యమంత్రి మాట సామెతకు కూడా తన సహాయానికి రాలేదన్న అసంతృప్తి కూడా వుంది ఆయనలో. ఈ కుంభకోణంలో తన పాత్ర, ప్రమేయం లేవన్న విషయం సాధారణ జనానికి కూడా అర్థమయ్యే పరిస్థితి వున్నా; ముఖ్యమంత్రి, సత్యనారాయణ రావుకు క్లీన్‌చిట్ ఇవ్వడానికి చూపిన వుత్సాహం, తన విషయంలో చూపలేదని ఆయన బాధ పడుతున్నాడు.

ఈ నేపథ్యంలో పిసిసి కార్యవర్గ ఏర్పాటు సమస్య వచ్చింది ఇప్పుడు. ప్రభుత్వంలోనే కాక, పార్టీలో కూడా తన పట్టు, ముద్ర స్పష్టంగా వుండాలన్నది వైఎస్ సంకల్పం. అయితే అందుకు కేశవరావు సుముఖంగా లేరు. పిసిసి తన కార్యస్థానం కాబట్టి, అది పూర్తిగా తన అదుపాజ్ఞలలోనే వుండాలన్నది ఆయన కోరిక. రాష్ట్రంలో



ఇతరత్రా వున్న సీనియర్ నేతలను కలుపుకపోయి, అన్ని వర్గాల సమన్వయం సాధించాలన్నది కేశవరావు తాపత్రయం. ఈ

తరువ 7వ పేజీలో

బిజెపిలోనూ అడుగిడిన అణగతొక్కే సంస్కృతి

అసూయా ద్వేషాలు, గిట్టని వారిని పాతాళానికి అణగతొక్కడం వంటి చర్యలు కాంగ్రెస్, టిడిపి వంటి సాధారణ పార్టీలకే కాదు; బిజెపి వంటి కార్యకర్తల పునాది, క్రమశిక్షణ కల్గిన పార్టీలోనూ వుంటాయని నిరూపితమైంది – రాష్ట్ర బిజెపి నేత వేణుగోపాలరెడ్డి విషయంలో. వేణుగోపాలరెడ్డి గారు బిజెపిలో చాలా సీనియర్ నేత; ఆర్ఎస్ఎస్‌లో కీలక వ్యక్తి; వారి పత్రిక జాగృతికి దశాబ్దాలుగా సంపాదకత్వం నిర్వహిస్తున్న మేధావి. వ్యక్తిగా పెద్దమనిషి. అయితే ఇటీవల కొంతకాలంగా ఆయన్ను పూర్తిగా తెరమరుగు చేస్తున్నది బిజెపి. అందుకు కారణం – రాష్ట్ర పార్టీలో పలుకుబడి కల్గిన కొందరు పెద్ద నేతలకు ఆయనకు గిట్టక పోవడమేనని చెప్పున్నారు.

బిజెపి కేంద్రంలో అధికారంలో వున్నప్పుడు వేణుగోపాలరెడ్డి రాష్ట్ర పార్టీ కార్యదర్శిగా కీలక బాధ్యతలు నిర్వహించాడు. ఆ సమయంలో ఆయనకు, కేంద్రంలో అధికారం నెరపే నేతలకు మధ్య పొరపొచ్చాలు వచ్చాయి. నామినేటెడ్ పదవులకు కార్యకర్తలను ఎంపిక చేయడంలో, కేంద్ర నాయకులు తమ ఇష్టానుసారం వ్యవహరించడాన్ని వేణుగోపాలరెడ్డి తప్పు పట్టారు. ఆర్ఎస్ఎస్‌లో కానీ, బిజెపిలో కానీ, దీర్ఘకాలం సేవలు అందించిన వారికే పదవులు ఇవ్వాలని షరతు పెట్టారాయన. ఆర్ఎస్ఎస్ పెద్దలందరూ ఆయన్నే సమర్థించారు. పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆ మేరకు ఒక తీర్మానం కూడా చేయించారు. అప్పట్లో వేణుగోపాలరెడ్డి మాట ఆర్ఎస్ఎస్‌లో శాసనంగా చలామణి అయ్యింది. అదీకాక, రాష్ట్ర నేతల మీద అద్వానీ, వాజపాయీలకు తరచూ లేఖలు వ్రాసేవారాయన. దానితో, తమ దగ్గరకు పదవుల కోసం ఎవరు వచ్చినా, వేణుగోపాలరెడ్డి వద్దకు వెళ్లి, అనుమతి తీసుకోమని చెప్పక తప్పలేదు ఢిల్లీ పెద్దలకు. తమపై ఈ పెత్తనం ఏమిటి అన్న అసంతృప్తి వారిలో ఆనాటి నుంచి రాజుకుంటూనే వుంది.

> నెల్లూరీయుడు, ఆర్ఎస్ఎస్‌లో కీలక వ్యక్తి, బిజెపి సీనియర్ నేత వేణుగోపాల్‌రెడ్డికి పథకం ప్రకారం పార్టీలో పొగ పెట్టేశారు.

ఎందువల్లనో ఈ మధ్య వేణుగోపాలరెడ్డి ప్రభావం కొంత తగ్గింది. ఆ అదును చూసి ఆయన తిరిగి లేవకుండా దెబ్బతీశారు ఢిల్లీ నేతలు. ఆయన్ను దక్షిణాది రాష్ట్రాలలో పార్టీ నిధులు సేకరించే విభాగానికి ఇన్‌ఛార్జిగా బదలీ చేశారు. తద్వారా ఆయనకు రాష్ట్ర వ్యవహారాలపై పూర్తి పట్టు తప్పింది. అంతటితో ఆగకుండా జాగృతి సంపాదకత్వ బాధ్యతల నుంచి కూడా తొలగించారు. తనకు ఏ సంబంధంలేని, కనీసం భాష కూడా రాని పాండిచ్చేరి వంటి రాష్ట్రాలలో తానెట్లా పని చేయగలనని ఆవేదన చెందుతున్నారు వేణుగోపాలరెడ్డి గారు. ఆ వైరాగ్యంతోనే ఆయన పార్టీకి పూర్తిగా దూరం కావాలన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తున్నది. ఒక స్వచ్ఛంద సేవా సంస్థను స్థాపించి, దాని నిర్వహణ పర్యవేక్షించుకునే నెపంతో, తనను పార్టీ బాధ్యతల నుంచి పూర్తిగా తప్పించమని కోరారట ఆయన.

బిజెపి, ఆర్ఎస్ఎస్‌లకు తన జీవితమంతా అంకితం చేసి మరీ పనిచేసిన ఒక సీనియర్ నాయకుడికి ఈ గతి పట్టడం; వానప్రస్థాశ్రమం స్వీకరించవలసిన దుర్గతి ఏర్పడడం బిజెపి కార్యకర్తలలో పెద్ద చర్చకు దారి తీస్తున్నది. వేణుగోపాలరెడ్డి గారు నెల్లూరీయుడు.



రోడ్డు ప్రమాదాల నివారణపై ముఖ్యమంత్రి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ రవిచంద్ర, ఎస్పీ శివధర్‌రెడ్డి, ఎఎస్పీ డివిఎస్ఎన్.మూర్తి

ఓక్స్ వ్యాగన్ కొంటె కోరికలు

వ్యక్తులకు వలెనే ప్రభుత్వాలను కూడా కొన్ని ఆశలు ఊరిస్తూ వుంటాయి; ఆశ నిరాశల మధ్య వూగిసలాడే పరిస్థితి ఏర్పడుతూ వుంటుంది. జర్మనీకి చెందిన కార్ల తయారీ సంస్థ ఓక్స్ వ్యాగన్ ఇప్పుడు మన రాష్ట్ర ప్రభుత్వాన్ని అట్లనే ఏడిపిస్తున్నది. ఓక్స్ వ్యాగన్ కార్ల తయారీ కర్మాగారం భారతదేశంలో పెట్టాలన్న ప్రతిపాదన చాలా ఏళ్లక్రితమే వచ్చింది. అప్పటినుంచి ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దానికోసం సకల ప్రయత్నాలూ చేస్తూ వచ్చాడు. వారు అడిగిన కోరికలన్నీ తీరుస్తామని హామీల వర్షం కురిపించారు. కానీ ఆ సంస్థ మాత్రం ఆయన వున్నన్ని రోజులూ ఏ నిర్ణయమూ తీసుకోకుండా కాలక్షేపం చేసింది. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత అదే ప్రయత్నం మరొకసారి మొదలైంది. పరిశ్రమల మంత్రి బొత్సా సత్యనారాయణ ఉత్తరాంధ్రకు చెందినవాడు కావడంతో; విశాఖపట్నంలో ఈ ఫ్యాక్టరీ సాధించి పెట్టగలిగితే తన పేరు ఆ ప్రాంతం ప్రజల మనసులలో చిరకాలం నిల్చి పోతుందని కలలు కన్నాడు. అందుకోసం రాష్ట్రం నుంచి పెద్ద సంఖ్యలో అధికారులను వెంటేసుకుని ఆ దేశం వెళ్లి వచ్చాడు. ఆయన ప్రయత్నం కొంత ఫలించి, ఓక్స్ వ్యాగన్ ప్రతినిధులు విశాఖపట్నం వచ్చి, స్థల పరిశీలన జరిపారు. తమకు కేటాయించే భూమిని మాత్రమే కాకుండా; విశాఖపట్నం వసతులన్నిటినీ క్షుణ్ణంగా చూశారు వారు. విమానాశ్రయంలో ఏయే విమానాలు దిగగలవు; తమ ఇంజనీర్లు, వున్నతాధికారులు వచ్చిపోవడానికి, విడి భాగాలు ఎయిర్ లిఫ్ట్ చేయడానికి తగిన వసతి వుందా లేదా అన్నదీ చూశారు. దాదాపుగా వారు అడిగిన అన్ని ప్రశ్నలకూ సమాధానాలు చెప్పింది రాష్ట్ర ప్రభుత్వం; వారు కోరిన కోరికలన్నీ తీర్చడానికి కూడా సిద్ధపడింది. అయితే వెళ్తూ వెళ్తూ వారొక విచిత్రమైన సమస్యను లేవనెత్తారు. విశాఖపట్నంలో నైట్‌క్లబ్‌లు, పబ్‌లు, బార్ డ్యాన్స్‌లు లేవు కాబట్టి, తమ సిబ్బంది రాత్రిపూట విలాసాలకు ఏదైనా ఇబ్బంది ఎదురౌతుందే మోనని వెళ్లారు వారు. విచిత్రమైన సమస్య ఇది. మన సంస్కృతిలో బహిరంగ రాత్రి విలాసాలు నిషిద్ధం; వారికేమో అవి కావాలి. రాత్రి సమయంలో తింటూ, తాగుతూ, నృత్యాలు చేస్తూ కాలం గడిపితే మనసు ప్రశాంతంగా మారి, పగలు బాగా పని చేయగలరు అన్నది వారి అభిప్రాయం. వేల కోట్ల పెట్టుబడితో పెట్టబోయే ఇటువంటి పరిశ్రమ స్థాపనకు నైట్ లైఫ్ ఇచ్చే క్లబ్‌లు లేకపోవడం అన్నది పెద్ద సమస్య కాదు. కానీ, వారు ఇచ్చే వారు, మనం తీసుకునే వారం కాబట్టి,

తరువ 7వ పేజీలో

కమ్యూనిస్టులతో చెలిమికి తహతహ లాడుతున్న చంద్రబాబు!

హితులు విహితులుగా మారితే వచ్చే కష్టాలేమిటో చంద్రబాబుకు బాగా అనుభవంలోకి వస్తున్నది. తెలుగుదేశం పార్టీ చాలాకాలం కమ్యూనిస్టులతో సహవాసం చేసింది. వారిద్దరి మధ్య పొత్తు నడిచినన్ని రోజులూ కమ్యూనిస్టులు చంద్రబాబును, తెలుగు దేశం పార్టీని తమ భుజాల మీద మోసేవారు. అసెంబ్లీలో పి.జనార్దనరెడ్డి వంటి ప్రతిపక్ష నేతలు ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టేటప్పుడు, తెలుగుదేశం ఎమ్మెల్యేల కంటే ముందుగా పువ్వాడ నాగేశ్వరరావు వంటి కమ్యూనిస్టు మిత్రులు ప్రభుత్వానికి అండగా నిలబడేవారు. విమర్శకులను కూర్చోమని గద్దించేవారు. బయట కూడా అదే తరహా మద్దతు ఇచ్చేవారు. అయితే రాష్ట్రంలోని కమ్యూనిస్టుల కంటే కాషాయాంబర ధారులతోనే అధిక ఓట్లు వస్తాయన్న ఆశతో వారి పుట్టి నదిలో ఎట్లో ముంచేసి, బిజెపి పడవ ఎక్కాడు చంద్రబాబు. అప్పటి నుంచి వీరిద్దరి మధ్య పాత సయోధ్యత పునరావృతం కావడం లేదు. ఎన్నికల పొత్తేకాదు, రాజకీయ అంశాలలో ఏకీభావానికి కూడా కమ్యూనిస్టులు సిద్ధంగా లేరు. అప్పటికీ చంద్రబాబు తన శక్తి వంచన లేకుండా ప్రయత్నిస్తున్నారు వారికి దగ్గర కావడానికి. ఆయన ఎంత దగ్గరగా రాజూస్తే వారంత దూరం జరిగి పోతున్నారు. మరీ ముఖ్యంగా సిపిఎం నేత వి.వి.రాఘవులు గారికి చంద్రబాబు పట్ల సదభిప్రాయం వున్నట్లు కన్పించదు. చంద్రబాబు ఏ రాజకీయ వాదిని కూడా నిష్కల్మషంగా వుండనివ్వడని; ఏదో ఒక రూపంలో ప్రలోభపెట్ట జూస్తాడన్నది ఆయన అభిప్రాయం.

ఇప్పుడు చంద్రబాబు ప్రతిపక్షంలో వున్నాడు. పలు అంశాలలో సిపిఎం కూడా ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తున్నది. అటువంటి అంశాలలో మనం ఇద్దరం కలిసి పని చేస్తాము అని ప్రతిపాదనలు పంపుతున్నాడు చంద్రబాబు. కానీ వాటిని సిపిఎం అంగీకరించడం లేదు. మీ దారి మీది, మా దారి మాది అని నిర్మొగమాటంగా ఆ ప్రతిపాదనలు తిరస్కరిస్తున్నారు. అంతటితో ఆగితే పెద్ద సమస్య లేదు. ప్రభుత్వ వ్యతిరేకతతో తెలుగుదేశం పార్టీ చేపట్టే కార్యక్రమాలను, చంద్రబాబు ప్రకటనలను సైతం ఎద్దేవా చేస్తున్నారు కమ్యూనిస్టులు. అది చంద్రబాబుకు తీవ్రమైన మానసిక అశాంతి కల్గిస్తున్నది. ఆర్టీసి కార్మిక సంఘం సమ్మె నిర్ణయం తీసుకోగానే; చంద్రబాబు తాను అందుకు మద్దతు తెలుపుతున్నానని ప్రకటించాడు. లతో చెలిమి కట్టాలి అనేది చంద్రబాబు ఆశ. అయితే వారి నిర్ణయాలు రాష్ట్ర స్థాయిలో జరిగే సూచనలు లేవు. ఢిల్లీలో యుపిఏ ప్రభుత్వ బరువు బాధ్యతలన్నీ మోస్తున్నది వారే కాబట్టి; ఒక్క ఆంధ్ర వ్యవహారంలో విడిగా నిర్ణయం తీసుకునే పరిస్థితి లేదు. కేంద్రంలో కాంగ్రెస్‌తో ఏదైనా పేచీ వచ్చి; లేదా కేంద్ర స్థాయిలో తృతీయ ఫ్రంట్ ప్రతిపాదనలు ఒక కొలిక్కి వస్తే కానీ ఆ ప్రతిపాదన పరిశీలించే స్థితిలో లేరు కమ్యూనిస్టులు. అయినా చంద్రబాబులో ఏదో ఆశ కొటకలాడుతున్నది. బిజెపితో చెలిమి ఇక ఎంతమాత్రం క్షేమం కాదన్న నిజం ఆయనకు

> సిపిఎం రాష్ట్ర కార్యదర్శి బి.వి.రాఘవులుకు బాబు పట్ల సదభిప్రాయం లేదు. వీలుదొరికినప్పుడల్లా బాబును గేలిచేసి, గాలి తీసి సతాయిస్తున్నారాయన.

ఆ వెంటనే బి.వి.రాఘవులు ఒక ప్రకటన చేస్తూ, చంద్రబాబుకు ఆర్టీసి గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని, ఆర్టీసి ఈ దుస్థితికి రావడానికి కారణం ఆయనేనని ఎద్దేవా చేశాడు. దానితో జూనియర్ డాక్టర్ల సమ్మె విషయంలో పెదవి విప్పి మాట్లాడడానికే భయపడి పోతున్నాడు చంద్రబాబు. తానేమి మాట్లాడితే కమ్యూనిస్టుల నుంచి ఏ విమర్శ వినవలసి వస్తుందో అన్నది ఆయన సంకోచం.

రేపటి ఎన్నికల లోపల కమ్యూనిస్టు అర్థమై పోయింది. వారిని ఎట్లా వదిలించుకుందామా అన్న ఆలోచనలో వున్నారాయన. ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలలో సిపిఎంతో చెలిమి చేయగలిగితే; దాన్ని సంకేతంగా భావించి బిజెపి తనంతట తాను దూరం వెళ్లి పోతుందని; తన మీద నెపం వుండదని ఆయన ఆశ. అయితే అందుకు బి.వి.రాఘవులు ఎంత మాత్రం అవకాశం ఇవ్వడం లేదు. వీలు దొరికినప్పుడల్లా చంద్రబాబును గేలిచేసి, గాలి తీసి సతాయిస్తున్నారాయన.

హృదయపూర్వక కృతజ్ఞతాభివందనములు



శ్రీ కొమ్మి లక్ష్మయ్యనాయుడు గారు
శాసనసభ్యులు, ఆత్మకూరు

ఆత్మకూరు మండలం కరటంపాడు ఎమ్పీటిసి సభ్యునిగా నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నందుకు శాసనసభ్యులు **శ్రీ కొమ్మి లక్ష్మయ్యనాయుడు** గారికి తెలుగుదేశం పార్టీ మరియు ఇతర పార్టీ నాయకులు, అభిమానులందరికీ నా

హృదయపూర్వక కృతజ్ఞతలు

తెలియజేయుచున్నాను.



గార్లపాటి వేణుగోపాలనాయుడు
ఎమ్పీటిసి సభ్యులు, కరటంపాడు
ఆత్మకూరు (మం)

కృతజ్ఞతాభివందనములు



స్వర్గీయ
ఎస్.వి.రామారావు

నాపై ఎంతో విశ్వాసంతో నెల్లూరు జిల్లా తెలుగు యువత కోశాధికారి బాధ్యతలు అప్పచెప్పిన తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి, జిల్లా పార్టీ అధ్యక్షులు **సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి** గారికి, అధికార ప్రతినిధి **వై.వి.నాయుడు** గారికి నా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ ఎల్ల వేళలా మీ ఆశీస్సులు వుండాలని కోరుకుంటూ...



బొగ్గవరపు శ్రీనివాసరావు (అన్నపూర్ణ శీను)
కోశాధికారి, నెల్లూరు జిల్లా తెలుగు యువత

ఇదేమి ముగింపు?

మూడు వందల కోట్ల రూపాయల విలువకు మించిన దేవాదాయ భూ కుంభకోణాన్ని రాష్ట్ర ప్రభుత్వం విచిత్రమైన మలుపు తిప్పింది. కర్ర విరగకుండా, పాము చావకుండా కుంభకోణంపై దర్యాప్తు ముసుగు కప్పి, జనం దృష్టిని ఏమార్చడంలో సఫలీకృతమైంది. దేముడి భూములు కొన్నవారు ఇబ్బంది పడడం లేదు; అంతా చట్ట ప్రకారం జరిగింది కాబట్టి, ప్రభుత్వం ఆ లావాదేవీని రద్దు చేసినా, న్యాయస్థానాలకు వెళ్లి, భూములు స్వాధీనం చేసుకోవచ్చు అన్న ధీమాతో వున్నారు వారు. వాటిని అక్రమంగా అమ్మిన అధికారులకూ పెద్ద ఇబ్బంది లేదు. రిటైర్డ్ దేవాదాయ కమిషనర్ వెంకటేశ్వర్లు చీఫ్ సెక్రటరీకి వ్రాసిన లేఖ చూస్తే అది అర్థమై పోతుంది. తాను ఏది చేసినా, చట్ట ప్రకారమే చేశానని; తనకు ముందు వుండిన కమిషనర్ల కంటే అధిక ధరలకు భూములు అమ్మానని ధైర్యంగా చెప్తున్నారాయన. ఎసిబి కేసులు ఇటువంటి వారిని ఏమీ చేయలేవు. ఆయన ఇంట్లో ఎసిబి వారికి ఒక్క కాగితం ముక్క దొరకలేదు. కుంభకోణం వెలుగులోకి వచ్చిన వారం రోజుల తర్వాత, తీరికగా, ముందు సమాచారం ఇచ్చి మరీ వెళ్తే – ఆధారాలు దొరికేటట్లు పెట్టడానికి ఆయనేమీ చెవిలో పువ్వు పెట్టుకుని లేడు కదా? సీనియర్ ఐఎఎస్ అధికారి జెపి మూర్తి ఇంటి సంగతీ అంతే. ఆయన విదేశాల నుంచి వెనక్కు తిరిగి వచ్చి, ఇల్లు సర్దుకున్న వరకు వేచి వుండి; ఆ తర్వాత సోదా జరిపారు ఎసిబి అధికారులు. ఖాళీ ఇంట్లో వారేమి వెతకగలరు? ఏమి దొరకపుచ్చుకోగలరు?

మంత్రి సత్యనారాయణ రావు విషయంలో మరింత వుదారంగా వ్యవహరించింది రాష్ట్ర ప్రభుత్వం. తన అమాయకత్వం వల్ల కానీ, అజ్ఞానం వల్ల కానీ – ఈ కుంభకోణానికి తలుపులు బార్లా తెరిచిన వాడు సత్యనారాయణరావు అన్న సంగతి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఆ విషయం పత్రికలు కానీ, ప్రతిపక్షాలు కానీ చెప్పలేదు; తానే ఒప్పుకున్నాడు. క్యాబినెట్ సమావేశంలో, పత్రికా విలేకరుల సమావేశాలలో, ఇంటా, బయటా పలుమార్లు చెప్పుకున్నాడు. భూముల అమ్మకంపై వున్న నిషేధాన్ని తాను ఒక్కరి కోసం సడలిస్తే, అధికారులు దాన్ని ఇంత పెద్ద కుంభకోణానికి వాడుకున్నారని వాపోయాడు. దొంగతనం ఒకటి చేసినా, వంద చేసినా తప్పు తప్పే. మంత్రి ఇచ్చిన అవకాశం వల్ల ఈ కుంభకోణం జరిగిందని అంత స్పష్టంగా తెలిసినప్పుడు – ఆ మంత్రి నిర్దోషి అని వదిలి వేయడం ఏ చట్టం, ఏ ధర్మం ప్రకారం న్యాయం అవుతుంది? పైగా ఈ వివాదం నుంచి ఆయనకు మనశ్శాంతి కల్పించడం కోసం ఆయన శాఖను మార్చి; క్రీడలు, సాంస్కృతిక శాఖ ఇచ్చాడు ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి.

ఈ విషయంలో అధికారుల పట్ల ఒక రకంగాను, మంత్రుల పట్ల మరొక రకంగాను వ్యవహరిస్తున్నది రాష్ట్ర ప్రభుత్వం. సత్యనారాయణ రావుకు శాఖ మార్చడం ద్వారా, రాజకీయ వాదులు ఏ నేరం చేసినా శిక్ష వుండదు అన్న సందేశం ఇచ్చాడు ముఖ్యమంత్రి.

జిమ్మిక్కైతు

ఇంత పెద్ద కుంభకోణం వెలికి వచ్చిన తర్వాత ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి అన్న పరిశీలన జరిపితే – విచారం కల్గుతుంది. ఇటువంటి సందర్భాలలో చర్యలు రెండు రకాలుగా వుండాలి. మొదటిది – బాధ్యులైన అధికారులు, రాజకీయ వాదులను చట్టం పరిధిలో నేరం నిర్ధారించడానికి, శిక్షించడానికి, దోపిడీ సొమ్ములో కొంతకు కొంతైనా రాబట్టడానికి ప్రయత్నం జరపడం మొదటి చర్య; భవిష్యత్తులో మరొకసారి ఇటువంటివి పునరావృతం కాకుండా, చట్టానికి ఎక్కడ లోపం వుందో కనిపెట్టి, సరిదిద్దడం రెండవ చర్య. దీనివల్ల నష్టపోయిన ప్రభుత్వ ఆస్తులను తిరిగి రాబట్టుకోవడం మూడవ చర్య. చిట్టచివరి ఒక్క అంశంలో తప్ప, తతిమా రెండింటిలో ప్రభుత్వం పారదర్శకంగా, చిత్తశుద్ధితో వ్యవహరించలేదు అన్నది నిష్ఠూరమైన నిజం.

దర్యాప్తుకు రెండు పద్ధతులు అనుసరించింది ప్రభుత్వం. మొదటిది – ఎసిబి; రెండవది న్యాయవిచారణ. ఐఎఎస్ అధికారుల మీద ఎసిబి శాఖకు చెందిన చిన్నా చితక వుద్యోగులు విచారణ జరపడం అసాధ్యం. అందుకు పూనుకుంటే వారి మీద వారిపై అధికారుల నుంచే ఎటువంటి వత్తిడులు వస్తాయో ఊహించుకోవచ్చు. దర్యాప్తు అంటూ కాలహరణం చేయకుండా, నేరుగా అవినీతి నిరోధక చట్టాల క్రింద న్యాయ స్థానాలలో కేసులు దాఖలు చేసి, ప్రాసిక్యూట్ చేసే వీలు వుంది. దాన్ని వుపయోగించుకుని వుంటే బాగుండేది. న్యాయ విచారణ విషయంలో మరింత నిస్సిగ్గుగా కేసును నీరుగార్చే ప్రయత్నం చేసింది ప్రభుత్వం. ఇప్పటి సమస్య – ఈ మూడు వందల కోట్ల రూపాయల దోపిడీకి కారకులెవరు అనేది మాత్రమే. విచారణ అంత వరకే పరిమితం చేస్తే – త్వరత్వరగా కాగితాలు చూసి, ఏదో ఒక నిర్ధారణకి రావచ్చు. కానీ, గత తొమ్మిదేళ్లలో దేవాదాయ శాఖలో జరిగిన అవ్యవహారాలన్నిటి పైనా విచారణకు ఆదేశించి, దీన్నొక రాజకీయ సమస్యగా మార్చారు. దాని అర్థం విచారణలో దోషులు ఎవరో తేలడం ప్రభుత్వానికి ఇష్టం లేదు అని మాత్రమే. తొమ్మిదేళ్ల కాగితాలు చూడాలంటే న్యాయ విచారణ కమిషన్‌కు ఎన్నేళ్లు వ్యవధి కావాలి?

ఏది ఏమైనా ఈ కుంభకోణానికి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ముగింపు మాత్రం ప్రజలు హర్షామోదాలు పొందే రీతిలో లేదు అన్నది నిజం.

జిల్లా వార్తలు

24-6-1955

పేజీలు: 8 వెల: 0-2-0

నెల్లూరు అభ్యర్థి కోదండరామిరెడ్డి!

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరు సత్యనారాయణ రాజు గారు 23తేది సాయంత్రం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి వంగల్లు కోదండరామిరెడ్డి గారికి ప్రచారం చేసే నిమిత్తం సర్వేపల్లి నియోజక వర్గంలో పర్యటన ప్రారంభించారు. 23తేది పేడూరు ఫిర్కాలోని పోట్లపూడి, ఈదూరు, తోటపల్లిగూడూరు బహిరంగ సభల్లో వుపన్యసించారు. వందలాది ప్రజలు – రైతులు, హరిజనులు సభలకు విచ్చేశారు. సభలకు వెన్నెలకంటి రాఘవయ్య గారు అధ్యక్షత వహించారు. అన్ని చోట్ల ఎలక్షన్ వాతావరణం గోచరించింది.

సభాధ్యక్షులు రాఘవయ్య గారు సత్యనారాయణ రాజు గారిని పరిచయం చేస్తూ, వారు అకుంఠిత దేశభక్తుడు, త్యాగ మూర్తి, బీదవారు, యువకులని వారి నాయకత్వం క్రింద కాంగ్రెస్ సంస్థ పూర్వపు టొన్నత్యాన్ని పొందగలదని ఆశిస్తున్నామని, కాంగ్రెస్ అభ్యర్థి కోదండరామిరెడ్డికి అఖండ విజయం చేకూర్చి, దేశ గౌరవాన్ని, నెహ్రూ గౌరవాన్ని, కాంగ్రెస్ ప్రతిష్టను కాపాడవలసినదిగా వుద్బోధించిరి.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు సత్యనారాయణ రాజు గారు యిలాగున ఉపన్యసించారు. గతసారి, ఈ జిల్లాకే గాక రాష్ట్రానికి నాయకుడైన గోపాలరెడ్డిని మీ నియోజక వర్గంలో గెలిపించిన గౌరవం మీకు దక్కింది. గోపాలరెడ్డి గారు ఇక్కడ

50 ఏళ్ల క్రితం

రాజీనామా ఇవ్వవలసి రావడం వల్ల ఈ ఉప ఎన్నిక ఏర్పడింది. ప్రజాస్వామిక దేశాలలో ఒక ప్రభుత్వం యొక్క కార్య విధానము పట్ల ప్రజాభిప్రాయాన్ని కొలిచే కొలబద్దగా వుప ఎన్నిక ప్రాధాన్యం వహిస్తున్నది. జనరల్ ఎన్నికల తర్వాత ప్రప్రథమ ఎలక్షన్ కావడం వల్ల సర్వేపల్లి ఉప ఎన్నికకు గొప్ప ప్రాధాన్యం వుంది.

కాంగ్రెస్ అభ్యర్థితో స్వతంత్రుడు పోటీ రావడం విచారకరం. ఈ ఎలక్షన్‌లో కమ్యూనిస్టులు, ప్రజా సోషలిస్టులు తమ ఆశయాలను, కంకీకొడవలిని, మరి చెట్టును పదలి బాణం చేపట్టడం సిగ్గు చేటు. కోదండరామిరెడ్డి, నెహ్రూ నిలబెట్టిన అభ్యర్థి. వారిని గెలి పించడం, నెహ్రూను బలపరచినట్టు. నెహ్రూ ప్రతిష్టను, కాంగ్రెస్ సీనును దృష్టిలో పెట్టుకొని గతంలో గోపాలరెడ్డి గారికిచ్చిన మెజార్టీ కంటే కోదండరామిరెడ్డికి హెచ్చు మెజార్టీ ఇచ్చి కాంగ్రెస్‌కు అఖండ విజయం చేకూర్చండి అని ముగించారు.

ఈదూరు సభలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, స్వతంత్ర అభ్యర్థి గెలిస్తే కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలో చేర్చుకుంటారని ఏ.సి.సోదరుడు చేస్తున్నారని చెప్పే దుష్ప్రచారాన్ని నమ్మవద్దని, ఆ గతి కాంగ్రెస్‌కు పట్టనవసరం లేదని చెప్పారు.

– మా.ప్ర.వి.

సర్వేపల్లి చెణుకులు

బెజవాడ రామచంద్రారెడ్డి గారి నైతిక ఆశీర్వాదం కాంగ్రెస్‌కు, కొడుకు పాపిరెడ్డి గారి కృషి స్వతంత్ర సోమిరెడ్డికి, పెదబ్బయ్యరెడ్డి గారి మాట కోదండరామరెడ్డికి, దొడ్ల లక్ష్మయ్య మమత – చిన రావు సాహెబ్ దౌత్యం, ఆదెయ్య స్వతంత్రకు, డిఎస్ రెడ్డి పలుకుబడి కాంగ్రెస్ కోదండయ్యకు –

తరువ 10వ పేజీలో

పెట్రో ధరల బాదుడు అన్యాయం

కేంద్రంలోని యూపిఏ ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలను మళ్లీ పెంచడం దారుణం. ధరలు పెరగడం మూలంగా నెల్లూరులో పెట్రోల్ లీటరు ధర 43.97, డీజిల్ ధర 31.52 పైసలయ్యింది. దీని మూలంగా నిత్యావసర వస్తువుల రవాణా ధరలు పెరిగిపోతాయి. ప్రతి వస్తువు రేటు పెరిగి సామాన్యుడు విలవిలలాడాల్సి వస్తుంది. వాస్తవానికి పెట్రోల్ లీటరు ధర 17 రూపాయలైతే పన్నుల రూపేణా 27 రూపాయలు చెల్లించాల్సి రావడం కన్నా ఘోర మింకొకటి లేదు. కామ్రేడులు నిజంగా కేంద్ర ప్రభుత్వంపై కన్నెర్ర జేసి వుంటే పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగి వుండేవి కావు.

నెల్లూరు జె.పోలిరెడ్డి

పరోక్ష ఎన్నికలు మంచిది కాదు

రాష్ట్ర క్యాబినెట్ ఆమోదించిన మునిసిపల్ పరోక్ష ఎన్నికల నిర్ణయం కేవలం పదవులు పొందేందుకు చేసింది. రాష్ట్రం లోని మునిసిపల్ సంస్థలపై పూర్తి ఆధిపత్యం సంపాదించటానికి చేసిన ఎత్తుగడగా భావించవచ్చు. దీని కోసమే నామినేటెడ్ సభ్యులకు, నామినేటెడ్ ప్రతినిధులకు ఓటింగ్ హక్కు కల్పిస్తున్నారు. దీని మూలంగా ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులు ఛేర్మన్లుగా గెలిచే అవకాశం వుండదు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికార పార్టీపై ప్రజ

జనవాణి

లలో తీవ్రమైన అసంతృప్తి ఏర్పడింది. ఇది ఒకవేళ ఎన్నికలలో ఓట్ల రూపంలో ప్రభావం చూపితే ప్రత్యక్ష పద్ధతిలో ఛేర్మన్ల ఎన్నిక అధికార పార్టీకి సవాలు లాంటిది. మెజారిటీ మునిసిపల్ సంస్థలపై ప్రతిపక్ష అభ్యర్థులు విజయం సాధించితే అధి ష్టానం దృష్టిలో రాష్ట్ర కాంగ్రెస్ చులకనగా మారే అవకాశం వుంది. అందుకని స్థానిక సంస్థలకు అధికారాలు ధారాదత్తం చేసే బదులు వాటిపై పరోక్ష పద్ధతిలోనే విజయం సాధించి పట్టు నిలుపుకోవాలని అధికార పార్టీ ఆశయంగా కన్పిస్తుంది.

నెల్లూరు కె.రమణయ్య

ప్రభుత్వ వైఫల్యం

విద్యా సంవత్సరం ప్రారంభంలో ప్రభుత్వం పాఠ్య పుస్తకాలను సకాలంలో ముద్రించి రవాణా చేయలేక పోవడం ప్రైవేటు ప్రచురణకర్తలకు వరంగా మారింది. ప్రభుత్వం ప్రతి ఏడాది ఎయిడెడ్, మునిసిపల్ స్కూళ్ల విద్యార్థులకు సకాలంలో పుస్తకాలు అందించడంలో విఫలమవుతుండడంతో పాఠ్య పుస్తకాల కొరత ఏర్పడి, విద్యార్థులు నకిలీ పాఠ్య పుస్తకాలను ఆశ్రయిస్తున్నారు. దీనివల్ల డిమాండ్ పెరిగి నకిలీ పాఠ్య పుస్తకాలు ముద్రించే ప్రైవేటు వ్యక్తుల వ్యాపారం 'మూడు పువ్వులు ఆరు

తరువ 10వ పేజీలో



నెల్లూరు సంగతులు

బాడుగేలా? జలగేలా??

నెల్లూరు కార్పొరేషన్ అయ్యాక పౌర సౌకర్యాలు మెరుగు పడాల్సింది పోయి సలు రకాల కష్టాలు మొదలయ్యాయి. వీటిలో ప్రధానంగా చెప్పుకోవాల్సింది ఇంటి బాడుగలు పెరగడం, ఆరేడు నెలల క్రితం మధ్య తరగతి గృహస్తులుండను వెయ్యి రూపాయలకు అద్దె ఇల్లు దొరికేది. ప్రస్తుతం సింగిల్ బెడ్‌రూమ్ ఇల్లు 1500 రూపాయలకు పైన గాని దొరకడం లేదు. దీనికి తోడు గ్యాస్ వుంటేనే ఇల్లిస్తామంటున్నారు. భార్యా, భర్త, ఇద్దరు పిల్లలుంటేనే అద్దెకిస్తామని మరికొందరు కండిషన్లు పెడుతున్నారు. వేదాయపాళెం, పోస్టల్‌కాలనీ, పొదలకూరురోడ్డులోని గౌతమ్

కార్పొరేషన్ అయిన ఫలితం

నగర్, లేక్‌వ్యూ కాలనీ, మూలాపేటల్లో డబుల్ బెడ్‌రూమ్ వున్న ఇల్లు రెండు వేల రూపాయల తక్కువ అద్దెకు దొరకడం లేదు. ట్రంకురోడ్డుకు ఆనుకొని వుండే ప్రాంతాలు, బాలాజీనగర్, నవాబుపేట, టెక్కేమిట్ట, మాగుంట లేఅవుట్‌లోని డబుల్ బెడ్ రూమ్స్ సౌకర్యమున్న ప్లాట్, అపార్టుమెంట్‌లో దొరకాలన్నా మూడు వేల రూపాయలకు పైబడి చెల్లించక తప్పడం లేదు. విద్యార్థులు ఎక్కువ శాతం వుండే హరనాథపురం, రామలింగాపురం, చాకలివీధి, యడ్లవారి వీధి, రామ్మూర్తినగర్‌లలో చిన్నపాటి రూములు 1500 రూపాయల అద్దె పలుకుతున్నాయి. హరనాథపురం ప్రాంతాల్లో మంచినీటి సౌకర్యం లేకపోయినా ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీల మూలంగా అద్దెలు ఆకాశాన్ని అంటు

తొరవ 11వ పేజీలో

ప్రచార నిధి "ప్రసాదమే"

జిల్లాలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ల ఆవశ్యకత గూర్చి ప్రజలకు తెలియజెప్పి వారిని చైతన్య పర్చి ఆపరేషన్ల ధియేటర్లకు నడిపించేందుకు విడుదలవుతున్న ప్రచార నిధులు స్వాహా అవుతున్నాయి. దీంతో జిల్లాలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ల లక్ష్యం కుంటి నడకన నడుస్తుంది. కుటుంబ నియంత్రణ ప్రచారాన్ని పర్యవేక్షించను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధి కార్యాలయంలో 'డెమోసెల్' అనే ప్రత్యేక విభాగముంది. వీరు ప్రభుత్వం విడుదల చేసే నిధులతో పోస్టర్లు, కరపత్రాలు ముద్రించి జిల్లాలోని మారుమూల గ్రామాల్లో ఆపరేషన్లపై ప్రచారం చేయాల్సి వుంది. గ్రామీణ మహిళలు, పురుషుల వద్దకు వెళ్లి ఈ ఆపరేషన్ల

కుటుంబ నియంత్రణలో...

ఆవశ్యకతను నొక్కి చెప్పి వారిని ఒప్పించి ఆపరేషన్ ధియేటర్ల వైపు నడిపించాలి. కాని జిల్లాలో ఈ విభాగం పూర్తిగా నిర్వీర్యమైంది. ఎక్కడైనా కుటుంబ నియంత్రణ క్యాంపులు జరిగే సమయంలో బ్యానర్లు పెట్టి సరిపెట్టుకొంటున్నారు. రికార్డుల్లో మాత్రం లక్షల్లో కరపత్రాలు, వేలల్లో బ్యానర్లు, వేల కిలోమీటర్లు తిరిగి ప్రచారం చేసినట్లు రికార్డుల్లో వ్రాసుకొని లక్షలు బొక్కేస్తున్నారు. జిల్లాలో కుట్టు కోత లేకుండా బటన్ హోల్ ఆపరేషన్లు చేసేందుకు శిక్షణ పొందిన ఇద్దరు ప్రభుత్వ డాక్టర్లున్నారు. కాని వీరి సేవలను కుటుంబ నియంత్రణ విభాగం వుపయోగించుకోవడం లేదు. బటన్ హోల్ ఆపరేషన్‌పై విస్తృత ప్రచారం చేస్తే పలువురు మహిళలు ఈ ఆపరేషన్ పట్ల ఆకర్షితులవడం ఖాయం. ఈ

తొరవ 11వ పేజీలో



ఎసి మనుమడు, ఆనం భక్తవత్సలరెడ్డి కుమారుడు రమణారెడ్డికి పసుపు కండువా వేసి తెలుగుదేశం పార్టీలో చేర్చుకొంటున్న ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి.

ఇరు "కళల" రౌడీలు

సివిల్, ఎక్సైజ్ పోలీసుల వుదాసీన వైఖరి వల్ల నెల్లూరు చెరువుకు దిగువన వున్న ఇరుగాళమ్మ సంఘంలో అసాంఘిక శక్తుల కార్యక్రమాలు ఎక్కువై పోయాయి. ఈ ప్రాంతంలో కొంత కాలంగా చిన్న స్థాయి గూండాలు, రౌడీల ఆధిపత్యం కొనసాగుతుంది. నగరానికి దూరంగా వుండడంతో కొన్ని ఇళ్లలో నాటుసారాయి, గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయి. వీటిని సేవించిన వ్యక్తులు ఇరుగాళమ్మను దర్శించను వచ్చిన భక్తులను ఇబ్బందులు పెడుతున్నారు. ఒంటరిగా వెళ్లే మహిళా భక్తుల బాధలు వర్ణనాతీతం. దేవాలయంలోకి పోయి వచ్చేసరికి మోటారు సైకిళ్లు, సైకిళ్లు మాయం చేస్తున్నారు. మంగళ, శుక్ర వారాల్లో పొద్దు పోయి నరసింహకొండ, జొన్నవాడలకు వెళ్లే భక్తులను ఇబ్బంది పెడుతున్నారు. గత రెండు నెలల వ్యవధిలో స్కూటర్లపై వెళ్తున్న నాలుగు జంటల బంగారు గొలుసులను ఇక్కడుంటున్న అసాంఘిక ముఠా ఆపి దోచుకొంది. గంజాయి కోసం సాయంత్రం నగరంలోని సోదా బ్యాచ్ ఇక్కడ చేరుతుండడంతో గొడవలు నిత్యకృత్యమై పోయాయి. దీంతో ఈ కాలనీలో నివాసముంటున్న ప్రజలు ఈ విషయాలను ఎవరికీ చెప్పుకోలేక కుమిలి పోతున్నారు. ఈ ప్రాంతంలో అసాంఘిక శక్తులు మరీ విజృంభించక ముందే సివిల్, ఎక్సైజ్ పోలీసులు ఈ ప్రాంతంలో దాడులు చేసి ఈ వ్యవహారాలను కట్టడి చేయాల్సి వుంది.

// లాలీ విరగాలి

దుస్థితిలో నెల్లూరు రైల్వే పోర్టర్లు

నెల్లూరు రైల్వేస్టేషన్‌లో పనిచేస్తున్న పోర్టర్లు దుస్థితిలో వున్నారు. చట్ట ప్రకారం రైల్వే పోర్టర్లకు కనీస వేతనాలు చెల్లించాలని హైకోర్టు తీర్పు ఇచ్చి వున్నా చెల్లించడం లేదు. రైల్వే పోర్టర్ల సర్వీసుల క్రమబద్ధీకరణకు ట్రిబ్యునల్‌లో నడుస్తున్న కేసులపై రైల్వే శాఖ స్టే ఆర్డర్లు పొందిందే తప్ప వీరి సంక్షేమం గూర్చి ఆలోచించడం లేదు. నెల్లూరు రైల్వేస్టేషన్‌లో 73 మంది పోర్టర్లు పనిచేస్తున్నారు. వీరికి రైల్వే శాఖ నెలకు 450 నుంచి 480 రూపాయల లోపు వేతనాలు చెల్లిస్తుంది. ఈ మొత్తం మూడు నెలలకొకసారి ఒక నెలకు మాత్రమే ఇస్తుంది. స్టేషన్‌లో వున్న పోర్టర్లు చాలరని 12 మందిని అదనంగా నియమించారు. పోర్టర్లు నిబంధనల ప్రకారం 8 గంటలు మాత్రమే పనిచేయాల్సి వున్నా రోజంతా పనిచేసినా ఒక్కొక్కరికి 70 రూపాయలకు మించి రావడం లేదు. స్టేషన్ ఉత్తరం వైపు వున్న పార్శిల్ ఆఫీసును తూర్పు వైపుకు మార్చడంతో లగేజీలను రైలులో ఎక్కించాలంటే ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుంది. పార్శిల్స్ తీసుకెళ్లే ట్రాలీలు కూడా బాగా లేవని; వాటి బేరింగ్‌లు, చక్రాలు పోతే తామే కొనుక్కొని వేయించుకొన్నామని పోర్టర్లు చెబుతున్నారు. విజయవాడ, విశాఖపట్నం స్టేషన్‌లో పనిచేస్తున్న పోర్టర్లకు రైల్వేశాఖ జీతాలు క్రమం తప్పకుండా చెల్లిస్తుంది. కాని నెల్లూరు పోర్టర్లకే వేతనాల సమస్య వేధిస్తుంది. ఇటీవల నెల్లూరు పర్యటనకు వచ్చిన కేంద్రమంత్రి లాలు ప్రసాద్ దృష్టికి ఈ విషయం తీసుకెళ్లినా ఫలితం దక్కలేదంటున్నారు.

దళారులున్నారు జాగ్రత్త

జిల్లాలోని ఎపిఎస్‌పి కానిస్టేబుళ్ల ఎంపిక జరుగుతుండడంతో ఈ వుద్యోగాలను ఇప్పిస్తామని కొందరు దళారులు రంగ ప్రవేశం చేశారు. శరీర దారుఢ్య పరీక్షలో అర్హత పొందితే హైదరాబాద్‌కు వెళ్లి వుద్యోగం వచ్చే విధంగా చూస్తామని సిరు ద్యోగుల నుంది భారీ మొత్తాలను అడ్వాన్సులుగా తీసుకొన్నట్లు తెలిసింది. ఎమ్మెల్యేల పేరు చెప్పి వారి అనుచరులు కొంతమంది ఈ దండకాలు చేసినట్లు గోలగోలగా వుంది. గతంలో ఎస్పీ హోంగార్డు వుద్యోగాలను ఎమ్మెల్యేలు సిఫార్సు చేసిన వ్యక్తులకు ఇవ్వక పోవడంతో ఈ వ్యవహారంలో పెద్ద గందరగోళం జరిగి,

కానిస్టేబుల్ పోస్టులకు...

హోంమంత్రి జానారెడ్డి వద్ద పంచాయతీ జరిగింది. ఈసారి ఎమ్మెల్యేలు - ప్రజల్లో తమకు గౌరవముండాలంటే కనీసం తాము చెప్పిన ఇద్దరికైనా వుద్యోగమివ్వాలంటూ హోంమంత్రికి ఇవ్వను ఒక జాబితా తయారు చేశారట. ఎపిఎస్‌పి కానిస్టేబుళ్ల వుద్యోగాలకు మూడు వేల మంది అభ్యర్థులు దరఖాస్తు చేయగా 15తేది నిర్వహించిన పరుగు పందెంలో 1118 మంది విజేతలుగా నిలిచారు. వీరికి 22 నుంచి 27తేది వరకు పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో శారీరక దారుఢ్య పరీక్షలు నిర్వహిస్తారు. వీరిలో అర్హులకు తిరిగి రాత పరీక్ష నిర్వహించి అంతిమ ఎంపిక పూర్తి చేస్తారు. ఎస్పీ శివధర్‌రెడ్డి జిల్లాలో ఈ వ్యవహారం పూర్తిగా పకడ్బందీగా జరిపే ఏర్పాట్లలో బిజీగా వుండడం దృష్ట్యా దళారుల మాట విని నిరుద్యోగులు మోసపోకుండడం మంచిది.

ఎస్పీ గారి నైట్‌బీట్

బాధ్యతలు విస్మరించి నిద్రావస్థలో వున్న పోలీసు నైట్ బీటు సిబ్బందిలో మార్పుకు ఎస్పీ శివధర్‌రెడ్డి కసరత్తు ప్రారంభించారు. నెల్లూరు సరస్వతీనగర్‌లో వరుసగా మూడు ఇళ్లలో జరిగిన దోపిడీని ఏ మాత్రం ఎదుర్కోలేక పోయారంటూ నాల్గవ నగర పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆ రోజు నైట్ డ్యూటీలో వుండిన నలుగురు కానిస్టేబుళ్లు, మరో నలుగురు హోంగార్డులను సస్పెండ్ చేశారు. ఒక రోజు ఎనిమిది మందిని ఎస్పీ సస్పెండ్ చేయడంతో పోలీసు వర్గాల్లో ఈ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. నెల్లూరు నగరంలో రాత్రిపూట బీట్‌లో 150 మంది కానిస్టేబుళ్లుంటారు. వాస్తవానికి వీరు డ్యూటీ చేయక అర్ధరాత్రి దాటాక దారిన

8 మంది సిబ్బందిపై వేటు

వెళ్లే వాహనాలను ఆపి డబ్బులు వసూలు చేసుకొంటుంటారు. నైట్ బీట్ పోలీసులను పర్యవేక్షించాల్సిన ఎస్‌ఐ, సిఐలు ఇళ్లలో సుఖ నిద్రలో వుంటున్నారు. సరస్వతీనగర్‌లో దోపిడీ జరిగినపుడు డ్యూటీలో వుండాల్సిన కానిస్టేబుళ్లు, హోంగార్డులు ఆ ప్రాంతంలోనే లేరని విచారణలో తేలడంతో ఎస్పీ ఈ సస్పెన్షన్ వుత్తర్వులిచ్చారు. ఎస్పీ చర్యల వల్లనైనా నైట్‌బీట్ పోలీసుల్లో మార్పు వస్తే ప్రజలు రాత్రి వేళల్లో హాయిగా నిద్రపోతారు.

నెల్లూరులో ద్విచక్ర వాహనాల జోరు!

నెల్లూరీయులు ద్విచక్ర వాహనాల కొనుగోలు పట్ల అమితాసక్తిని ప్రదర్శిస్తు న్నారు. ఏటికేడాది వాహనాలు, పెట్రోల్ రేట్లు

తొరవ 11వ పేజీలో

హృదయపూర్వక అభివందనములు



మా శ్రేయోభిలాషి, నిస్వార్థపరుడైన
శ్రీ గార్లపాటి వేణుగోపాల్‌నాయుడు గారిని
ఆత్మకూరు మండలం కరటంపాడు ఎమ్మీటీసి
సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్న ప్రతి ఒక్కరికి
పేరు పేరున మా కృతజ్ఞతలు మరియు మరెన్నో
ఉన్నత పదవులు పొందవలెనని మనసార
కోరుకుంటూ...

సి.బాబు (పంతులు)
శ్రీ సాయి ట్రాన్స్‌పోర్ట్స్
మెయిన్‌బజార్, ఆత్మకూరు, ఫోన్: 220452

నెల్లూరులో కుక్కల బెడద తీరదా?

నెల్లూరు నగరంలో వీధి కుక్కల నిర్మూలనకు కేవలం మూడు లక్షల రూపాయలు ఖర్చు పెడితే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దొరుకుతుంది. కానీ ఈ పని చేయని కార్పొరేషన్, కుక్కలు పట్టేందుకు ఏడాదికి నాలుగు లక్షల రూపాయల చొప్పున ఖర్చు పెట్టిందంటే ఆశ్చర్యం కల్గక మానదు. ఒక్కొక్క కుక్కను పట్టి చంపను కార్పొరేషన్‌లో కుక్కలు పట్టే కాంట్రాక్టర్‌కు 30 రూపాయలు చెల్లిస్తుంది. కార్పొరేషన్ అధికారిక అంచనాల ప్రకారం నెల్లూరు నగరంలో ప్రస్తుతం 5వేల కుక్కలున్నాయి. వీటిని పట్టి చంపకుండా, పిల్లలు పుట్ట

మనసుంటే మార్గముంది

కుండా ఆపరేషన్లు చేయించి ఎఆర్‌వి ఇంజక్షన్ చేసి వదలాలని పశు సంవర్ధక శాఖ చట్టంలో వుంది. దీనికి గాను కేంద్ర ప్రభుత్వం మగ కుక్కకు 200 రూపాయలు, ఆడ కుక్క ఆపరేషన్ ఖర్చులకు 300 రూపాయలిస్తుంది. నెల్లూరు నగరంలోని కుక్కల పునరావాసానికి ఫౌండేషన్ ఫర్ యానిమల్స్ సంస్థకు రూరల్ మండలంలోని కల్లూరుపల్లి గ్రామంలో ఐదు ఎకరాల స్థలం పాత కలెక్టర్ అనంతరాము కేటాయించారు. కొందరు దాతల సహకారంతో సంస్థ కొన్ని రేకుల షెడ్లు వేయిం

తొరవ 11వ పేజీలో

జిల్లా వార్తలు

అప్పుడప్పుడు దాంగేలు ఎప్పుడూ పోలీసులు

జిల్లాలోని జాతీయ రహదారిపై అప్పుడప్పుడు వాహనదారులను దోపిడీ దొంగలు దోచుకొంటున్నారు. కాని ఇక్కడ పెట్రోలింగ్ చేసే పోలీసులు మాత్రం నిత్యం ద్విచక్ర వాహనదారులు, కార్లు, లారీలను ఆపి లైసెన్సులు, సీఖుక్, పొల్యూషన్ సర్టిఫికేట్లు అడుగుతూ దోపిడీ చేస్తారు. వీటిలో ఏది లేకపోయినా కేసు రాయను సంసిద్ధులవుతారు. వంద రూపాయలు తీసుకొని

ఇదీ హైవే దోపిడీ

50 రూపాయలకు రశీదిస్తారు. ఈ విధంగా ప్రభుత్వ ఖజానాకు చిల్లులు పెడుతూ తమ జేబులు నింపుకొంటున్నారు. చిల్లకూరు, దగదర్తి, గూడూరు, నెల్లూరుపాళెం, మనుబోలు, అయ్యప్పగుడి ప్రాంతాల్లో హైవే పెట్రోలింగ్‌లో వుండే సిబ్బంది వాహనాలు ఆపుతూ ఈ దోపిడీ చేస్తున్నారు. అందువల్లే పెట్రోలింగ్ డ్యూటీకి పోలీస్ కార్యాలయంలో మంచి డిమాండ్ వుంది. డ్యూటీ వేయను లంచాలు ఇస్తున్నట్లు గోలగోలగా వుంది. ఈ వ్యవహారాన్ని అరికట్టను పోలీసు వున్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాల్సి వుంది.

జిల్లాకు 10వేల ఇళ్లు

జిల్లాలో గ్రామీణ శాశ్వత గృహ నిర్మాణ పథకం క్రింద ప్రతి నియోజక వర్గానికి వెయ్యి ఇళ్ల వంతున 10వేల ఇళ్లు నిర్మించేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు మంజూరు చేసిందని, ఇవికాక రిజర్వు కోటా క్రింద మరో 1535 గృహాలను కేటాయించినట్లు హౌసింగ్ కార్పొరేషన్ ఛేర్మన్ డి.రాజేశ్వరరావు చెప్పారు. 20తేది రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో విలేకరులతో మాట్లాడారు. ఇందిర ఆవాజ్ యోజన పథకం క్రింద జిల్లాకు

గృహ నిర్మాణ సంస్థ ఛేర్మన్ వెల్లడి

4712 ఇళ్లను కేటాయించామని వీటిలో 914 ఇళ్లను అగ్ని బాధితులకు ఇచ్చేందుకు నిర్ణయించామన్నారు. వాల్మీకి అంబేద్కర్ యోజన పథకం క్రింద 2004-05 సంవత్సరానికి నిర్దేశించిన గృహాలు, అంతకు మునుపు పూర్తి చేయాల్సినవి 2724 గృహాలుండగా వాటికి గాను 10.90 కోట్ల రూపాయల నిధులు కేటాయించామన్నారు. 11.80 కోట్ల రూపాయల ఖర్చుతో పట్టణ గృహ నిర్మాణం క్రింద 2004-05 సంవత్సరానికి సంబంధించి 1900 ఇళ్లు, గతంలో మిగిలిన 1678 ఇళ్లను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాజీవ్ గృహకల్ప పథకం క్రింద జిల్లాలో 52.40 కోట్ల రూపాయల ఖర్చుతో 5240 ఇళ్లు

కొరవ 7వ పేజీలో



పెట్రోల్, డీజిల్ రేట్ల పెంపుకు నిరసనగా నెల్లూరులో ప్రదర్శన చేస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పైటి నాయుడు, కంభం విజయరామిరెడ్డి, శ్రీధర్‌కృష్ణారెడ్డి తదితరులు.

యమలోకదార్లు రోడ్లు

జిల్లాలో గత సంవత్సరం హత్యల కారణంగా 85 మంది చనిపోతే, రోడ్డు ప్రమాదాల మూలంగా 351 మంది చనిపోయారని ఎస్పీ శివధర్‌రెడ్డి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. 20తేది రోడ్డు ప్రమాదాల నివారణకు ముఖ్యమంత్రి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఎస్పీ శివధర్‌రెడ్డి మాట్లాడుతూ జాతీయ రహదారి మీద

ఏడాదిలో జిల్లాలో 351 మంది మృతి

ప్రతి 50 కిలోమీటర్లకు డ్రైవర్లకు రెస్ట్ ఏరియా ఏర్పాటు చేయమన్నారు. ఈ విషయమై రోడ్లు భవనాల శాఖ మంత్రి జక్కంపూడి రామ్మోహన్‌రావు మాట్లాడుతూ ప్రతి వంద కిలోమీటర్లకు ఒకచోట డ్రైవర్లకు రెస్ట్ ఏర్పాటు విషయం ప్రభుత్వ పరిశీలనలో వుందన్నారు. జిల్లా కలెక్టర్లు స్థలాలను కేటాయించితే సమిష్టిగా ఈ కార్యక్రమం చేపడ్తామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు ప్రతి సంవత్సరం 10 శాతానికి మించి పెరుగుతూ వేలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారని, మానవ ప్రాణం రక్షించడానికి ఏ ఒక్కరు అలసత్వం ప్రదర్శించవద్దని కోరారు. డ్రైవర్ల అలసత్వం, తప్పులను నివారించడానికి వారికి సరైన శిక్షణ, కౌన్సిలింగ్ అవసరమన్నారు. డ్రైవింగ్ లైసెన్సులు ఇచ్చేటప్పుడు శ్రద్ధ వహించడంతో పాటు, టీవి, వార్తా పత్రికల్లో ప్రకటనల ద్వారా డ్రైవింగ్‌కు సంబంధించిన మెళకువలు పాటించడాన్ని వివరించాలన్నారు. జాతీయ రహదారిలో స్పీడ్ లిమిట్స్ ఏర్పాటు చేసి ఎలక్ట్రానిక్ పరికరాల ద్వారా మానిటర్ చేయాల్సి వుందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు మరణాల రేటు తగ్గించడానికి రోడ్డు డివైడర్లు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ రవిచంద్ర మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల వల్ల జన నష్టం జరగకుండా పటిష్టమైన చర్యలు చేపడ్తామన్నారు. రోడ్ల మధ్యలో డివైడర్లు, రోడ్ల వెడల్పు కార్యక్రమాలు జిల్లాలోని మునిసిపల్ టౌన్స్‌లో చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎస్పీ డివిఎస్ఎన్ మూర్తి, డిప్యూటి ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ మోహన్ పాల్గొన్నారు.

వెంగమాంబ పేరంటాలు

దుత్తలూరు మండలంలోని నర్రవాడ గ్రామంలోని వెంగమాంబ పేరంటాలు ఈనెల 26 నుంచి 30తేది వరకు జరుగుతాయి. 26తేది నిలుపు, 27, 28 తేదీల్లో గ్రామోత్సవం, 29తేది పసుపు కుంకుమ ఉత్సవం, 30తేది పొంగళ్లు,

కొరవ 8వ పేజీలో

పనికి ఆహారం - అయ్యగార్ల కైంకర్యం

పనికి ఆహార పథకం పేరుతో తెలుగుదేశం నేతలు విపరీతంగా తినేశారని రచ్చచేసిన కాంగ్రెస్ నాయకులు సరికొత్త పథకం పనికి ఆహార హామీలో స్వాహాలకు పాల్పడుతున్నారు. కూలీలు వలస పోకుండా నిరోధించి పని కల్పించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనికి ఆహార హామీ పథకాన్ని రూపొందించింది. ఈ పథకంలో భాగంగా పశువుల తాగునీటికి చెరువుల్లో గుంటలు,

పట్టించుకొనే వారేరి?

కాలువలు, డొంకల మరమ్మత్తులకు నిధులు విడుదల చేస్తుంది. తోటపల్లి గూడూరు మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ పనులను కూలీల పొట్టలు కొట్టి యంత్రాలతో తూతూ మంత్రంగా చేయిస్తున్నారు. ఈదూరు సర్పంచ్ 3.60 లక్షల రూపాయల నిధులతో పనికి ఆహార హామీ పథకం క్రింద పశువులు చెరువులో నీరు త్రాగే పసతి కల్పించాల్సిన పనిని కూలీలతో కాకుండా జెసిబి వాడి తూతూ మంత్రంగా చేయించారు. ఈ వ్యవహారమై గ్రామస్తులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా అటవీశాఖ


తొరవ 8వ పేజీలో

కాంగ్రెస్ 'ఆత్మ' అదృశ్యం

ఆత్మకూరులో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండదండ లందించే నాయకుడు లేకుండా పోవడంతో పార్టీ పరిస్థితి దయనీయంగా మారింది. ఈ విషయం కరటంపాడు ఎంపిటిసి ఉప ఎన్నికలో బాగా బహిర్గతమయ్యింది. ఈ ఎన్నికకు కాంగ్రెస్ పార్టీ తరపున అభ్యర్థిని నియోజక వర్గ ఇన్‌ఛార్జిలు డాక్టర్ సుందరరామిరెడ్డి, ఆనం రామనారాయణరెడ్డిలు నిలబెట్టలేక పోయారు. అభ్యర్థిని నిలబడితే ఖర్చు పెట్టాల్సి వస్తుందని డాక్టర్

కార్యకర్తల లబో దిబో

ప్రాక్టీసు చేసుకొంటూ ఆస్పత్రిలో కూర్చొన్నారు. ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్య నాయుడు తన మనిషిగా గార్లపాటి వేణుగోపాల నాయుడ్ని నిలబెట్టి ఎన్నికను ఏకగ్రీవం చేశారు. తెలుగుదేశం పార్టీ తరపున నామినేషన్ వేసిన ఇద్దరినీ ఉపసంహరింప జేయడంలో 'కొమ్మి'కి ఎదురే లేకుండా పోయింది. అప్పనంగా పదవులిస్తే తీసుకోవడం మినహా అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆత్మకూరులో పోటీచేసి గెల్చే స్థితి లేకుండా పోయింది. నియోజక వర్గంలో కొందరు ముఖ్య నాయకులు ఆనం రామనారాయణరెడ్డి వద్దకు, ఇంకొందరు డాక్టర్ సుందరరామిరెడ్డి వద్దకు వెళ్తుండడంతో పార్టీ రెండు వర్గాలుగా చీలిపోయింది.



శ్రీ వెంగమాంబ పేరంటాలు దేవస్థానము

నల్లవాడ, దుత్తలూరు మండలం, నెల్లూరు జిల్లా. ఫోన్: 08629 - 240636

బ్రహ్మోత్సవ ఆహ్వానం

26-6-2005 నుండి 30-6-2005 వరకు

కార్యక్రమములు

26-6-2005	ఆదివారం	నిలుపు, సంతానం లేనివారు వరపడుట.
27-6-2005	సోమవారం	గ్రామ ఉత్సవం, సంతానము లేనివారు వరపడుట
28-6-2005	మంగళవారం	గ్రామ ఉత్సవం
29-6-2005	బుధవారం	పసుపు, కుంకుమ ఉత్సవం (పగలు)
		ప్రధానోత్సవం మరియు సాంస్కృతిక కార్యక్రమములు (రాత్రి)
30-6-2005	గురువారం	బండ్లు, పొంగళ్ళు, బందలాగు పందెము

వ్యవస్థాపక ధర్మకర్తలు — కార్యనిర్వహణాధికారి

నెల్లూరు సుబ్బరాజు విలేకరి

రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం


నెల్లూరు, కావలి, గూడూరు, వెంకటగిరిలలో 26తేది నుంచి కంప్యూటరైజ్డ్ రేషన్‌కార్డుల జారీకి ఏర్పాట్లు పూర్తయినట్లు కలెక్టర్ ఎం.రవిచంద్ర చెప్పారు. 23తేది కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. నాలుగు పట్టణాల పరిధిలో 61,188 తెలుపు, 64,801 పింక్ కార్డులున్నాయన్నారు. అన్నయోజన క్రింద 8380 కార్డులు, అన్న పూర్ణ పథకం క్రింద 672 కార్డులు కలుపుకొంటే మొత్తం మీద లక్షా 35వేల రేషన్ కార్డుల ద్వారా నిత్యావసర వస్తువులు సరఫరా చేస్తున్నామన్నారు. పింక్ కార్డులు కావాలనుకొన్న వారు భార్యాభర్తలు, తెల్లకార్డులు అవసరమైన వారు కుటుంబ సభ్యులు మొత్తంగా వచ్చి ఫోటో దిగాలన్నారు. పెళ్లయిన వారిని ఒక కుటుంబంగా పరిగణిస్తామన్నారు. దీనికోసం ఫోటోలు తీసుకునే కుటుంబం నుంచి 40 రూపాయలు వసూలు చేస్తామన్నారు. తెల్లరేషన్ కార్డుల జారీకి సవాలక్ష నిబంధనలు పెట్టారు. కార్పొరేషన్, మునిసిపల్ పట్టణాలలో ఇంటింటికి పంపిణీ చేయాల్సిన డిక్లరేషన్ ఫారాల పంపిణీ 24తేదీకి కూడా మొదలు కాలేదు. పరిశీలనలు, విచారణలు ఎప్పటికి పూర్తవుతాయో? నాలుగు వార్డులకు కలిపి ఒకచోట ఈ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం వల్ల అబందర భాయం. కాస్త ఆలస్యమైనా ప్రతి వార్డులో ఈ కార్యక్రమం చేపట్టడం ఉత్తమం. ఈ సమావేశంలో డిసిసి అధ్యక్షుడు ఎల్లసిరి గోపాలరెడ్డి, టిడిపి పార్టీ ప్రతినిధి ముంగమూరు శ్రీధర్‌కృష్ణారెడ్డి, బిజెపి జిల్లా కార్యదర్శి గడ్డం లక్ష్మీనారాయణ, సిపిఐ జిల్లా కార్యదర్శి పి.దశరథ రామయ్య పాల్గొన్నారు.

జడ్పీ సర్వసభ్య సమావేశం

జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం 27తేది జడ్పీ మీటింగ్ హాలులో జరుగుతుందని సిఇఓ ఎస్.విశ్వనాథరెడ్డి చెప్పారు.

నెల్లూరులో వరవరరావు

విప్లవ రచయితల సంఘం నాయకుడు వరవరరావు 20తేది నెల్లూరు వచ్చారు. నెల్లూరు సెంట్రల్ జైలులో రిమాండ్‌లో వున్న ప్రకాశం జిల్లా విరసం కన్వీనర్ పి.శ్రీనివాస్‌ను పరామర్శించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విప్లవ పార్టీలను అణచి వేయాలని ప్రయత్నిస్తుందన్నారు. గతంలో ఇటువంటి ప్రయత్నాలు చేసిన ప్రభుత్వాలు మట్టి కరిచాయన్నారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు ముందు నక్సలిజమే ప్రధాన అజెండా అన్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రపంచ బ్యాంకు అజెండాను అమలు పరుస్తుందన్నారు.



ప్రభుత్వ పాఠశాలలో చదివి జిల్లాలో పదవ తరగతి పరీక్షల్లో ప్రథమురాలిగా నిలచిన బుద్ధి బాలిక భవనానికి నగదు బహుమతి నందిస్తున్న డిఇఓ కృష్ణారావు, ప్రక్కన జిసి సంక్షేమాధికారి రాజు వున్నారు.

సెట్నల్ కార్యాలయంపై బిజెవైఎం దాడి

నెల్లూరు ఎకెనగర్‌లోని సెట్నల్ కార్యాలయంపై 20తేది బిజెవైఎం కార్యకర్తలు దాడిచేసి కుర్చీలు, టేబుళ్లు ధ్వంసం చేశారు. రాజీవ్ యువశక్తి పథకం ఎంపికలో జరిగిన అవకతవకలను నిరసిస్తూ ధర్నా నిర్వహించను వెళ్లిన కార్యకర్తలను కార్యాలయంలోకి పోలీసులు అనుమతించక పోవడంతో ఆందోళనకారులు ఆగ్రహించి ఒక్కసారిగా కార్యాలయంలోకి చొరబడి ఈ విధ్వంసం సృష్టించారు. ఈ గందర గోళానికి కారకులంటూ బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు వంశీధర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణతో పాటు మరో ఎనిమిది మం దిని పోలీసులు అదుపులోనికి తీసుకొన్నారు. రాజీవ్ యువశక్తి పథకం ఎంపికలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చెప్పినట్లు జరగడాన్ని నిరసిస్తూ శాంతియుతంగా ధర్నా చేస్తున్న తమను పోలీసులు, సెట్నల్ కార్యాలయాల వుద్యోగులు రెచ్చగొట్టారని యువమోర్చా నెల్లూరు నగర కార్యదర్శి పోకూరు మాధవ్ ఆరోపించారు.

స్వర్ణముఖి బ్యారేజ్‌పై బహిరంగ చర్చ

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న నీటి పారుదల ప్రాజెక్టుల్లో భాగమైన స్వర్ణముఖి బ్యారేజ్‌పై బహిరంగ చర్చ 26తేది నెల్లూరు కలెక్టరేట్‌లో జరుగుతుంది. 50కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మిస్తున్న ఈ బ్యారేజ్ పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. నీటి పారుదల విభాగంలో ప్రభుత్వ ప్రత్యేక సలహాదారు సీతాపతిరావు, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి మారుతి – నెల్లూరు నేతలతో కలిసి ఈ చర్చలో పాల్గొననున్నారు.

తెలుగుదేశంలో ఎసి మనుమడు

ఆనం వంశకీర్తిని జిల్లా రాజకీయాల్లో చిరస్థాయిగా నిలిచి పోయేలా చేసిన స్వర్గీయ ఎసి సుబ్బారెడ్డి మనుమడు, భక్తవత్సలరెడ్డి కుమారుడు రమణారెడ్డి 21తేది తెలుగుదేశం పార్టీలో చేరారు. ఎసి మాదిరే ఆజానుబాహుడైన రమణారెడ్డికి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సోమిరెడ్డి తలపైకెత్తి అతికష్టం మీద పసుపు కండువా మెడలో వేసి పార్టీలోకి ఆహ్వానించాడు. ఈ సందర్భంగా రమణారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు విధానాలు నచ్చడం వల్లే తెలుగుదేశంలో చేరాను. జులై 1తేది నుంచి నగరంలోని వార్డులన్నింటిలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తాను. రాజకీయాల్లో తాత ఎసి పేరు నిలబెట్టడానికి శక్తివంచన లేకుండా ప్రయత్నిస్తానన్నారు. ఎమ్మెల్యే బ్రదర్స్ వివేకానందరెడ్డి, రామనారాయణరెడ్డిలతో వచ్చిన విభేదాల వల్ల తెలుగుదేశం పార్టీలో చేరలేదు. అయినా ప్రతి కుటుంబంలో చిన్న చిన్న కలతలుంటూనే వుంటాయి. ఎసికి అసలు సిసలైన వారసులెవరన్నది భవిష్యత్తులో ప్రజలే తేల్చి చెబుతారన్నారు. రమణారెడ్డి, పార్టీకి కార్పొరేషన్ ఎన్నికల్లో వెన్నుదన్నుగా నిలవాలని, పదవులు రాలేదని బయటకు వెళ్లి పోవద్దని తెలుగుదేశం నేతలు చంద్రమోహన్‌రెడ్డి, బెజవాడ ఓబులరెడ్డి, ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి, కంభం విజయరామిరెడ్డి, రమేష్‌రెడ్డి, వైటి నాయుడు సలహా యిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో తెలుగు దేశం కార్యకర్తలు పాల్గొన్నారు.



నెల్లూరు సెంట్రల్ డ్రగ్ స్టోర్ నుంచి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలకు అవసరమైన వైద్య పరికరాలతో బయలుదేరిన వ్యానుకు జెండా ఊపి పంపుతున్న రాష్ట్ర వైద్య ఆరోగ్య సదుపాయాల సంస్థ డైరక్టర్ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

ఆరోగ్య కేంద్రాలకు వైద్య పరికరాల పంపిణీ

జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు 27 రకాల వైద్య పరికరాల పంపిణీ కార్యక్రమాన్ని 21తేది నెల్లూరులోని డ్రగ్ స్టోర్ వద్ద రాష్ట్ర వైద్య ఆరోగ్య సదుపాయాల సంస్థ డైరెక్టర్ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాను బాధ్యతలు స్వీకరించాక జిల్లాలోని ఆరోగ్య కేంద్రాలను సందర్శించినప్పుడు అక్కడి అధికారులు వైద్య పరికరాలు, మంచాల కొరతను తన దృష్టికి తీసుకొచ్చినట్లు చెప్పారు. తానీ విషయాన్ని రాష్ట్ర వైద్యాధికారుల దృష్టికి తీసుకెళ్లి వీటిని తెప్పించడం జరిగిందన్నారు. జిల్లాలో 250 హెల్త్ సబ్‌సెంటర్ల ఏర్పాటుకు ముఖ్యమంత్రి 12 కోట్ల 50 లక్షల రూపాయల నిధులు విడుదల చేశారు. కోటి 50 లక్షల వ్యయంతో నిర్మించబోతున్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖ నూతన భవన నిర్మాణపు పనుల టెండర్ల ప్రక్రియ పూర్తయ్యింది. తొమ్మిది నెలల్లో ఈ నిర్మాణం పూర్తవుతుందని వివరించారు.

వెలమ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు

సెవెన్త్, టెన్త్, ఇంటర్, డిగ్రీ కోర్సులలో ప్రతిభ చూపిన వెలమ విద్యార్థులకు నెల్లూరు జిల్లా వెలమ సంఘం స్కాలర్‌షిప్‌లివ్వాలని నిర్ణయించింది. మంచి మార్కులతో పాసై ఆర్థికంగా వెనుకబడిన వెలమ విద్యార్థులు సంఘం కార్యాలయంలో దరఖాస్తు తీసుకొని పూరించి, అవసరమైన పత్రాలు జతపర్చి జులై 9తేదిలోగా ప్లాట్ నెం.36, మెయిన్ రోడ్డు, రెవెన్యూకాలనీ, ఎకె నగర్ పోస్టు, నెల్లూరు-4 చిరునామాకు పంపమంటున్నారు. జులై 27తేది సంఘం కార్యాలయంలో స్కాలర్‌షిప్‌ల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని సంఘం అధ్యక్షులు పురిడి శ్రీనివాసులు చెప్పారు.

పెన్షనర్ల మీటింగు

నెల్లూరు పెన్షనర్ల అసోసియేషన్ సమావేశం 19తేది పోస్టల్ కాలనీలోని పిఅండ్‌టి హాల్‌లో జరిగింది. సంఘం

తొరవ 7వ పేజీలో

సప్తమ వర్ధంతి



కీర్తి శేషులు, మాననీయ

పర్వతరెడ్డి బాబుల్‌రెడ్డి గారు

(మాజీ రాజ్యసభ సభ్యులు, హైదరాబాద్)

మీరు మమ్మల్ని వీడి పరలోకాలకు వెళ్లి 20.6.2005తేది నాటికి ఏడు సంవత్సరాల కాలం గడిచిపోయింది.
అయినా ప్రతినిత్యం మీరు మా స్మృతిపథంలో మెదలుతూనే వున్నారు. మా ప్రతిపనిలో వెన్నుతట్టి
ప్రోత్సహిస్తూనే వున్నారు. మీ ఆదర్శాల బాటలో మా ప్రగతికి బాటలు వేసుకొని పయనిస్తున్నాం.
సర్వాంతర్యామి ఆ భగవంతుడు మీ పవిత్రాత్మకు శాంతిని, మీ కుటుంబానికి మనశ్శాంతిని,
ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ఆకాంక్షిస్తూ...

సదా మీ సంస్మరణలో...

కీ.శే.డా॥ కేతిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, (మేనల్లుడు)
కుమారులు
కేతిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, B.E., (U.S.A)
డాక్టర్ కేతిరెడ్డి రామిరాయి, M.D.,

కేతిరెడ్డి రామకోటారెడ్డి, (మేనల్లుడు)
కేతిరెడ్డి ఉషారాణి
డా॥ కేతిరెడ్డి శేఖర్, M.S.(Surgery)
కేతిరెడ్డి శశిధర్, B.E.,(Computers), M.B.A.

కష్టకాలం

మొదటి పేజీ తరువాయి

రకాలుగా వత్తిడులు తెచ్చారు. కానీ ఆయన ఎవరి మాటా విన్పించుకోలేదు. ముఖ్యమంత్రిని, హోంమంత్రిని కూడా పట్టించుకోలేదు. అంత స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకున్నప్పుడు – ఫలితం రెండు రకాలుగానూ వుంటుంది. సఫలమైతే అందరూ పొగుడుతారు; విఫలమైతే తిట్టి పోస్తారు. మొత్తం నష్టానికి బాధ్యుడిని చేస్తారు.

ఇంత రిస్కుతో సాహసించి స్వరణ్ జిత్‌సేన్ తీసుకున్న నిర్ణయాలు ఫలించాయి. ఈ రోజు రాష్ట్రంలో నక్సల్ సంస్థలన్నీ సంక్షోభంలో పడిపోయాయి. పోలీసులు ఒక ప్రణాళిక ప్రకారం పెట్టిన వత్తిడి తట్టుకోలేక దాదాపుగా ఒక స్థాయి కల్గిన నేతలంతా రహస్య ప్రదేశాలకు వెళ్లిపోయారు. రాష్ట్రంలో కూర్చొని, కార్యకర్తలను సమీకరించి, యుద్ధ వ్యూహాలు రచించే స్థితిలో ఏ నేత కూడా లేదు. మొదట స్థాయి నేతలు మాత్రమే, అదీ మారుమూల అడవులలో కూర్చొని, వ్యూహాలు రచిస్తున్నారు. పోలీసు స్టేషన్ల మీద కానీ, టిఆర్ఎస్ కార్యకర్తలను చంపే చర్యలలో కానీ పాల్గొన్న నక్సలైట్లను రెండు పదులు నిండని, నూనూగు మీసాల యువకులు కావడం గమనిస్తే – నక్సలైట్లు ఎదుర్కొంటున్న సమస్య అర్థమౌతుంది. చర్చల సమయంలో కొత్తగా తమ వద్దకు వచ్చిన కార్యకర్తలను మాత్రమే బహిరంగ చర్యలకు నియోగిస్తున్నారని దాని అర్థం. అనుభవం, సంస్థలో స్థాయి కల్గిన వారందరినీ పదిలంగా దాచిపెడుతున్నారు. ఒక రకంగా ఆత్మరక్షణలో పడిపోయారు నక్సలైట్లు.

అయితే ముప్పై ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో ఇంతకంటే అధికమైన సంక్షోభాలనే ఎదుర్కొన్నది నక్సల్ వుద్యమం. ఇంతకంటే దారుణమైన అణిచివేత చర్యలు చూసింది కూడా. అందువల్ల ఇప్పటి పోలీసు చర్యలతో నక్సల్ సమస్య ఒక కొలిక్కి వచ్చింది అని ఎవరైనా ఊహిస్తే అది పొరపాటే. తమకు జరిగిన నష్టాన్ని పూడ్చుకోవడానికి, మరొకసారి తమ వుద్యమంలో ఆత్మస్థైర్యం నింపడానికి, పోలీసును నైతికంగా దెబ్బ తీయడానికి అతి త్వరలోనే వారు ఏదో ఒక సంచలనాత్మక చర్యకు పూనుకోవచ్చునని పోలీసు అధికారులు అంచనా వేస్తున్నారు. మొత్తం దేశాన్ని లేదా రాష్ట్రాన్ని కల్లోల పరచగల సంఘటన ఒకటి సృష్టించే ఆలోచనలో, ప్రయత్నంలో వారున్నారన్నది ఇంటెలిజెన్స్ వర్గాల భోగట్టా. అది ఏది అన్నది, జరిగిన దాకా తెలిసే అవకాశం లేదు. అయితే వారికి అంతటి అవకాశం ఇవ్వకుండా, కీలకమైన నేతలు, అధికారులకు తగిన భద్రత కల్పించే యోచనలో వున్నారు పోలీసులు.

మరొక ప్రక్క నక్సల్స్ ప్రభావం, వునికి లేని ప్రాంతాలలో పోలీస్‌స్టేషన్లను, ప్రభుత్వ సంస్థలను లక్ష్యంగా చేసుకుని, నక్సల్స్ దాడులు జరపవచ్చునన్న అనుమానం కూడా వుంది. నక్సల్స్ ప్రభావం వున్న తెలంగాణా, పల్నాడు, రాయలసీమ ప్రాంతాలలోని పోలీసు స్టేషన్లను దుర్భేద్య దుర్గాలుగా మార్చింది ప్రభుత్వం. నక్సల్స్ దాడులు జరిపినా సమర్థవంతంగా ఎదుర్కొగలిగే రీతిలో ఆయుధాలు, సిబ్బంది, సమాచార సౌకర్యాలు వాటికి కల్పిస్తున్నారు. అయితే రాష్ట్రంలో కొన్ని వందల పోలీసు స్టేషన్లు ఎటువంటి భద్రతా ఏర్పాట్లు లేకుండా వున్నాయి. నక్సల్స్ ప్రభావం లేని ప్రాంతాలలో భద్రతా ఏర్పాట్లు వృథా అనే వుద్దేశంతో ఇంతకాలం వాటి పట్ల దృష్టి పెట్టలేదు ప్రభుత్వం. ఇప్పుడు వాటినీ ఒక కంట కనిపెట్టి చూడక తప్పేట్లు లేదు.

కొంటె కోరికలు

2వ పేజీ తరువాయి

వారు కొంటె కోరికలు కోరినా తీర్చక తప్పదు మనకు.

స్థల పరిశీలన తర్వాత మళ్లీ సమాధానం చెప్పలేదు ఆ కంపెనీ ప్రతినిధులు. ఇండియాలో, అదీ విశాఖపట్నంలో తమ ఫ్యాక్టరీ కడుతున్నదీ లేనిదీ సూచన మాత్రంగా కూడా తెలపడం లేదు. ఇక్కడేమో ఇటు అధికారులు, అటు మంత్రి సత్యనారాయణ ఓక్స్ వ్యాగన్ ఫ్యాక్టరీ వచ్చేసింది అన్నట్లు ప్రచారం చేసుకున్నారు. ఇప్పుడే సంగతీ తెలియక పోవడంతో ప్రజలకు, విలేకరులకు సమాధానం చెప్పడం కష్టంగా మారింది వారికి. ఫ్యాక్టరీ వస్తుంది అంటే – ఎప్పుడు, ఎట్లా అని విలేకరులు అడిగే ప్రశ్నలకు సమాధానాలు లేవు. ఇక రాదు అంటే – మీ చేత కాలేదు అని చంద్రబాబు గేలి చేస్తాడన్న సంశయం. దానితో విలేకరులనే తప్పించుక తిరుగుతున్నాడు మంత్రి సత్యనారాయణ.



జిల్లా పంచాయితీరాజ్ ప్రజా ప్రతినిధులు, వుద్యోగ సంఘాల సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచుల సంఘం అధ్యక్షుడు రమేష్‌బాబు, వేదికపై మెట్టా చంద్రశేఖర్‌రెడ్డి, బి.వి.రమణారెడ్డి తదితరులున్నారు.

చంద్రశేఖరరావు

12వ పేజీ తరువాయి

గానా రావడానికి కొంత సమయం పడుతుంది; పార్లమెంటులో బిల్లు పాస్ కావాలి కాబట్టి, అందరి ఆమోదం దొరికే వరకు వేచి వుండాలని జనాన్ని వేడుకుంటున్నారాయన. ఏదో ఒక రకంగా ఒకటి రెండేళ్లు పాటు కాలక్షేపం చేయగలిగితే – అటు ఢిల్లీలో, ఇటు రాష్ట్రంలో తనకు, తన వారికి పదవీ భోగం నిలుస్తుందని; ఏ మాత్రం పొరపాటు జరిగినా తమ పదవులే కాదు; తమ రాజకీయ జీవితాలే శంకరగిరి మాన్యాలు పట్టి పోతాయన్న నిజం ఆయనకు బాగా అర్థమైంది ఇప్పుడు. అందుకే ఆ వేడికోలు.

విభేదాల నిప్పు

మొదటి పేజీ తరువాయి

విషయంలో ఇద్దరి మధ్య పొరపొచ్చాలు ముదిరే సూచనలు కన్పిస్తున్నాయి. క్యాబినెట్ ఏర్పాటులో, మార్పులలో తన ప్రమేయం లేనప్పుడు; పిసిసి కార్యవర్గంలో తానెందుకు ఇతరులకు పాత్ర కల్పించాలి అన్న వాదన కేశవరావుది. ఈ సమస్యను వీరిద్దరు పరిష్కరించుకుంటారో లేక ఢిల్లీ పంచాయితీ పెట్టిస్తారో వేచి చూడాలి.

10వేల ఇళ్లు

5వ పేజీ తరువాయి

నిర్మిస్తున్నా మన్నారు. 4520 మంది సునామీ బాధితులైన మత్స్యకారులకు 40వేల ఖర్చుతో గృహాలను నిర్మించేందుకు మత్స్యశాఖ ఎంపిక చేసిందన్నారు. సునామీలో దెబ్బతిన్న మరో 280 గృహాల స్థానంలో తిరిగి ఇళ్లు నిర్మించేందుకు చర్యలు చేపట్టామన్నారు.

నెల్లూరు ముచ్చట్లు

6వ పేజీ తరువాయి

అధ్యక్షుడు పి.కృష్ణారావు మాట్లాడుతూ సంఘంలో ఇప్పటి వరకు వెయ్యి మంది జీవిత సభ్యులను చేర్చడం గర్వ కారణమన్నారు. ఉపాధ్యక్షుడు కొండాచారి ప్రభుత్వం నుంచి పెన్షనర్లకు రావాల్సిన డిఏ, పిఆర్‌సిలను గూర్చి విపులంగా వివరించారు. కార్యదర్శి రామానుజాచార్యులు మాట్లాడుతూ త్వరలోనే అసోసియేషన్‌కు నూతన భవనం కట్టేందుకు సన్నాహాలు మొదలెడుతున్నట్లు చెప్పారు. విశ్వజ్ఞాచారి ప్రార్థనతో కార్యక్రమం మొదలయ్యి, చెన్నకేశవులు వందన సమర్పణతో ముగిసింది.

జూబ్లీ ఆస్పత్రిలో మాతృ – శిశు దిన్

నెల్లూరు నగరంలో మద్రాసు బస్టాండ్ వద్ద నుండే జూబ్లీ ఆస్పత్రిలో ఈ రోజు (24తేది) మాతృ శిశు దిన్‌ను నెల్లూరు టౌన్ జేసిస్ నిర్వహించింది. ఆస్పత్రిలో వుండిన 120 మంది తల్లీ బిడ్డలకు రొట్టె, గుడ్లు, పాలు, పండ్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమం జేసిస్ మహిళా విభాగం ఛేర్‌పర్సన్ కె.సుభాషిణి, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఎ.వి.లక్ష్మీలత, ఆస్పత్రి ఇన్‌ఛార్జి డాక్టర్ అంజనీ బాయి పాల్గొన్నారు.

గర్భిణీ స్త్రీలకు ఉచిత వైద్య శిబిరం

నెల్లూరు బృందావనంలోని దుర్గా సూపర్ స్పెషాలిటి హాస్పిటల్‌లో గర్భిణీ స్త్రీల కోసం డాక్టర్ యశోధర ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరాన్ని బీహార్‌లోని ఐఏఎస్ అధికారి కె.పరుశురామ్ ప్రారంభించి, మాట్లాడుతూ సేవాదృక్పథం బీహారు కన్నా ఆంధ్రరాష్ట్రంలోనే ఎక్కువన్నారు. డాక్టర్ యశోధర మాట్లాడుతూ తాను పరీక్షిస్తున్న గర్భిణుల్లో వేసవి కారణంగా ఉమ్మ నీరు తగ్గిపోయి వుందన్నారు. దీనివల్ల నెలలు నిండకుండానే కాన్పు అవుతుందన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా వున్నప్పుడు గర్భిణీ స్త్రీలు శరీరంలోని లవణాలు తగ్గిపోకుండా చూసుకోవాలన్నారు. దీని కోసం కొబ్బరి నీరు, మజ్జిగ తాగడం మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ చార్లెస్ ఉమాపతి, డాక్టర్లు వివిఎస్ రెడ్డి, మహేష్, హేమలత పాల్గొన్నారు.



నెల్లూరులో విరసం నాయకుడు వరవరరావు.

డాక్టర్ల కుటుంబాల వేడుక

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నెల్లూరు నగరంలోని డాక్టర్ల కుటుంబాల వేడుకను 26తేది సాయంత్రం ఐఎమ్మే హాలు దగ్గర జరుపుతుంది. ఈ సందర్భంగా డాక్టర్ల కుటుంబీకులకు గానం, నృత్యం, నటన పోటీలు నిర్వహిస్తారు. ఈ వేడుకకు కలెక్టర్, ఎస్పీ, నెల్లూరు ఎమ్మెల్యే ముఖ్య అతిథులుగా విచ్చేస్తారని కార్యక్రమ నిర్వాహకుడు డాక్టర్ జడ్.శివప్రసాద్ చెప్పారు.

చిత్రకారుడు రాజసింహ మరణం

నెల్లూరీయుడు, తంజావూరు చిత్రకళలో చేయి తిరిగిన చిత్రకారుడు రాజసింహ (76), 23తేది టౌన్‌హాల్‌లో గుండె పోటుతో మరణించారు. ఇక్కడ జరుగుతుండిన అన్నమాచార్య జయంతోత్సవాల సందర్భంగా పండితుడు మేడసాని మోహన్ చేతుల మీదుగా సన్మానం పొందిన కొద్ది క్షణాల్లోనే ఈ దుర్ఘటన జరిగింది. రాజసింహ, సింహపురి ఫైన్ ఆర్ట్స్ అకాడమీ స్థాపించి జిల్లాలో పలువురికి చిత్రకళ పట్ల ఆసక్తి కలిగేలా చేశారు. నెల్లూరు మునిసిపల్ కౌన్సిలర్‌గా, ధర్మరాజుల స్వామి దేవస్థానం ఛేర్మన్‌గా పని చేసి పేరు గడించారు.

లెక్చరర్ సుబ్రహ్మణ్యం మరణం

మూలాపేట వాసి, నెల్లూరు కెఎసి, బుచ్చిరెడ్డిపాళెం, సూళ్లూరుపేట గవర్నమెంట్ జూనియర్ కాలేజీల్లో ఇంగ్లీషు లెక్చరర్‌గా పనిచేసి విద్యార్థుల అభిమానం పొందిన కొలనకుదురు వెంకటసుబ్రహ్మణ్యం (74), 17తేది మరణించారు. ఆయనకు నలుగురు కుమారులు, ఒక కుమార్తె.

***

వాసిలి గ్రామంలో ఉపాధ్యాయునిగా మంచి పేరుతెచ్చుకొన్న లేట్ సుందర బాలయ్య సతీమణి యశోదమ్మ (85), 23తేది మరణించారు. ఆమెకు ముగ్గురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు.

ఆత్మీయులను కోల్పోయిన పై కుటుంబాల వారికి మా సానుభూతి.

పదవీ విరమణ శుభాకాంక్షలు



32 సంవత్సరాలు తమ ఉపాధ్యాయ వృత్తిలో ఎంతో మంది విద్యార్థినీ, విద్యార్థుల బంగారు భవితకు బంగారు బాటలు వేసిన మా సహచర ఉపాధ్యాయుడు **బట్టు ఆదినారాయణయ్య** గారు తే30.6.2005దిన పదవీ విరమణ చేయు శుభసందర్భంగా వారికి మా శుభాకాంక్షలు తెలుపుతూ... వారి శేష జీవితం ఆయురారోగ్య ఐశ్వర్యాలతో గడపాలని ఆశిస్తూ...

సి.హెచ్.చలమయ్య, టీచర్, పాతకాశీపాళెం
ఎస్.వెంకటేశ్వరరావు, టీచర్, జొన్నవాడ
కె.వి.నారాయణ, రిటైర్డ్ టీచర్
వి.శ్రీనివాసులు, టీచర్, సౌత్ స్కూల్
వి.చిన్నబ్బాయి, టీచర్, పెనుబల్లి
నిరంజన్, H.M. డివిఎస్ఆర్ హైస్కూల్
ఎం.బాబయ్య, టీచర్, వవ్వేరు

వంగల్లు హజరత్తయ్య, టీచర్, వవ్వేరు
బి.వి.ప్రసాదరావు, టీచర్, బాపనగుంట
జి.వెంకటరావు, టీచర్, కొత్తమినగల్లు
సి.హెచ్.వెంకటనారాయణ, రిటైర్డ్ టీచర్
వి.వి.శేషులు, టీచర్, దగదర్తి
ఎస్.హజరత్‌బాబు, టీచర్, దగదర్తి
పరమేశ్వరరావు, టీచర్, దగదర్తి

వెంకారెడ్డి, టీచర్, దగదర్తి
టి.శ్రీనివాసన్, టీచర్, దగదర్తి
పి.సుబ్రహ్మణ్యస్వామి, టీచర్, పోలినాడిచెరువు
సి.హెచ్.మల్లికార్జునరావు, రిపోర్టర్, ప్రజాశక్తి
కాసా సుధాకర్, టీ బంకు
సూర్యనారాయణ, రేషన్ షాపు డీలర్
పి.వి.కృష్ణ, టీ బంకు

అన్నదమ్ములు - ఇళ్లు

బి.రమణయ్య గూడూరు

* తూర్పు, ఉత్తరాల్లో ఇంటికి 'శాల' నిర్మించుకోవచ్చునా? పల్లెల్లో నిర్మాణాలు ఎలా చేయాలి?

ఇల్లు ఎలాంటిదయినా తూర్పు, ఉత్తర ఈశాన్య ప్రాంతాలను కలిపి 'ద్విశాల' నిర్మించుకోవడం శుభప్రదం.

ఎన్.హరినాథరెడ్డి సికింద్రాబాద్

* అన్నదమ్ములు స్థలంలో ఇళ్లు ఏ విధంగా నిర్మించుకోవాలి?

అన్నదమ్ములు ఏ దిక్కులోనైనా 'వెన్ను' చూపేలా ఇళ్లు కట్టుకోకూడదు. రెండిళ్లు ఒకే దిక్కులో వచ్చేలా చూసుకోవాలి.

ఎల్.లక్ష్మీకాంతమ్మ బెంగుళూరు

* ఈశాన్యం బరువని చెట్టు కొట్టారు. ఇపుడు ఇల్లు బోసి పోయి నట్లుంది?

ఫలించే చెట్టు ఈశాన్యంలో వున్నా 'కాపు' తర్వాతే కొట్టాలి. ఇంతకూ చెట్టున్న ప్రాంతం ఈశాన్యం కాదు. 1/8 వంతు మాత్రమే ఈశాన్యం.

వాస్తు సందేహాలు - సమాధానాలు

ఆచార్య సుబ్రహ్మణ్య మహర్షి

ఫోన్ : 0861 - 2338159

4వ వీధి, గాయత్రినగర్, ఎ.కె.నగర్ పోస్టు, నెల్లూరు - 4

ఎ.వెంకటసుబ్బమ్మ కర్నూలు

* తెల్ల బిల్లేడు తీసివేయాల్సి వస్తే ఏ పద్ధతిలో తీయాలి?

ఉదయాత్పూర్వం, మట్టితో సహా తీసి ఇంటి బయట నాటాలి. మొక్క స్థానంలో నల్లమిరియాలు చల్లాలి.

జె.మల్లేశం హైదరాబాద్

* ఎప్పుడూ అనారోగ్యాలే ఇంట్లో, ప్లాను పంపిస్తున్నాను.

ప్లాను ప్రకారం ఇల్లు వెంటనే మార్చండి. మీ యింటి దగ్గర శూశానం వుంది. అట్లా కొగ ఇంటికి తగలకూడదు. తాతగారి శిలా ప్రతిష్ఠ తీసి 'దక్షిణం మూలా - దక్షిణ నైరుతి, లేదా ఆగ్నేయం వైపు ఉంచండి.'

జి.రామస్వపంతులు విశాఖ

* ఇంటికి నైరుతిలో వాయువ్యంలో ఎత్తైన చెట్లు ఉన్నాయి. ఇంటి ముందు ఖాళీ స్థలం ఎక్కువగా వుంది. ఇంటి ముందు

సినిమా

మరో హాట్ బేబి వచ్చింది

విపాసబసు, మల్లికాషెరావత్, నేహా ధూపియా, కత్రినాకైఫ్, యానాగుప్తాల బాటలో బాలీవుడ్‌లో ఇంకొక జవ్వని అందాల ఆరబోతకు రెడీగా వుంది. ఇంతకూ ఈ భామ ఢిల్లీ, ముంబాయి నుంచి ఊడిపడలేదు. ఈమె పేరు కైనాజ్ పర్వీన్. సగం పర్షియన్, సగం రష్యన్. అంటే తల్లితండ్రులు పర్షియా, రష్యాలకు చెందిన వారు. నటిగా తొలిసారి కెనడా నుంచి టీవి రంగంలో అవకాశం

ఇరగ దీస్తుంది

సంపా దించి రామ్‌గోపాలవర్మ చూపుల్లో పడింది. ముంబాయికి వాలిపోయి మకాం పెట్టింది. వర్మ, రామ్‌సే చిత్రంలో బుక్ అయ్యింది. విచిత్రమేమిటంటే కైనాజ్ బాలీవుడ్‌లో అడుగు పెట్టిందో లేదో ఆమె వెంటనే పుకార్లు కూడా బయల్దేరాయి. కైనాజ్ క్యారక్టర్ గూర్చిన కథనాలు ఒక పోర్టల్ క్యారీ చెయ్యటంతో కైనాజ్ మనస్తాపం చెందింది. నటిగా నా కెరీర్ మలచు కోవటానికి ప్రయత్నిస్తుంటే నా మీద గాసిప్పు రాయటం ఏం బావుండదం లేదు. నేను చాలా స్నేహ పూర్వకంగా వుంటాను. నాకు ఎవరి తోనూ విరోధం లేదు. అలాగని అతి చనువుగా వుండను. దయ చేసి నన్ను అర్థం చేసుకోండి అంటున్నది కైనాజ్ పర్వీన్.

స్పీడ్‌గా లేకపోతే ఎలా?

ఎస్ఎస్ మ్యూజిక్ ఛానల్‌లో తేనె లొలికే మధుర కంఠంతో జనాన్ని మోహింప చేసే యాంకర్‌గా శ్రియారెడ్డిని చెప్పుకోవచ్చు. ఆ ఛానల్ మాదిరి ఆమె కూడా స్పీడే. తన గూర్చి చెప్తూ భవిష్య పథకాలంటూ నాకేవీ లేవు. ఈ రోజు కోసం జీవించాలి. సంతోషంగా వుండాలి. అదే నా పాలసీ. దాపరికాలు లేకుండా వుండటమే నా బలం. నా అసహనమే నా బలహీనత. ఏదైనా కావాలనుకుంటే, తక్షణమే అది నాకు దక్కాలన్న పిచ్చి వుంది నాకు.

శ్రియారెడ్డి

నేను తెలుగు చిత్రం అప్పుడు - ఇప్పుడు లోను, మళయాళంలో 'బ్లాక్, బరాళ్' లోనూ మమ్ముట్టితో నటించాను. ఇప్పుడు తమిళ, మళయాళాల్లో తీయ బోతున్న చిత్రానికి కాల్‌షీట్స్ ఇచ్చాను. కమర్షియల్ చిత్రాల పట్ల నాకు ఆసక్తి లేదు. నాకు నచ్చిన టీవి కార్యక్రమం ఎస్ఎస్ ఛానల్‌లో నేను నిర్వహిస్తున్న 'కనెక్ట్' మాత్రమే. సినిమా, ఫ్యాషన్, లైఫ్‌స్టైల్ వంటి విషయాలను యూత్ ఫుల్‌గా

కొరవ 11వ పేజీలో



ప్రేమికులు'లో యువరాజ్ కొమ్మ

ఆ గోదిలో! ఆ రాత్రి! ఏం జరగలేదు ! నమ్మండి!!

హిందీలో టెలివిజన్ తెరపై తొలి సెక్సీ తారగా పేరు తెచ్చుకొని ఆ తర్వాత హిందీ సినిమాల్లోకి అడుగు పెట్టిన సంగీతాఘోష్ ఒక సినిమా షూటింగ్ నిమిత్తం దుబాయ్ వెళ్లింది. తను నటించే చిత్రంలోనే వికాస్‌భల్లా అనే అందగాడు నటిస్తున్నాడు. అతడితో తిరగడం మొదలెట్టేసరికి షూటింగ్ పూర్తయిన వెంటనే హోటల్ ఖాళీ చేసి తిరుగు ప్రయాణం అవమని నిర్మాతలు చెప్పారు. ఒక్క రోజు వుండి షాపింగ్ చేసుకుంటానన్నా విన్లేదు. దీంతో మకాం వికాస్ వుండే రూమ్‌కి మార్చింది. ఆ రాత్రి ఆ రూమ్‌లోనే అతడితో గడిపింది. ఈ వార్త బాలీవుడ్‌లో గుప్పుమంది. అయితే అక్కడ తెలిసిన వారెవ్వరూ లేక అతడొక్కడి తోనే పరిచయం వుండడంతో అతడి రూమ్‌కి వెళ్లానే గానీ అంతకు మించి మీరనుకొంటున్నట్లు ఏం జరగలేదు అని సంగీత సన్నాయి నొక్కులు నొక్కుతుంది. పైగా తాను అలాంటి దాన్ని కాదని సినిమాల్లో కూడా మేఘనానాయుడు, నేహా ధూపియా చేసే పాత్రలు అస్సలు చేయనని, మంచి నటిగా పేరు తెచ్చుకొని ఆపైన పెళ్లి చేసుకొని మంచి భార్యగా మసలు కొంటానంటున్నది.

ఏడ్చే నటి!

ధన 51చిత్రంలో నటించిన సలోనీ మంచి గుర్తింపు తెచ్చుకొంది. ఈ చిత్రం మూలంగానే తరుణ్, రాజాలతో 'ఒక ఊరిలో' సినిమాలో నటించే ఛాన్స్ వచ్చింది. ఈ సినిమాలోని సెంటిమెంట్ సన్నివేశాలు చేయడానికి గ్లిజరిన్ వద్దని చెప్పిన ఆమె ఎన్ని కడవలు కావాలంటే అన్ని కడవల నీటిని కళ్ల నుంచి కుమ్మరించే సరికి సినీ యూనిట్‌లోని వాళ్లు ఆశ్చర్య పోయారట. ఆ సినిమా నిర్మాత చంటి అడ్డాల ఈ సంగతే చెబుతూ చాలాకాలం క్రితం

కొరవ 11వ పేజీలో

సంగీత ఘోష

కెమెరా దాయని అందాలు

బాయ్స్ ఫేమ్ హీరోయిన్ జెనీలియా గ్లామర్ డాల్‌గా చిత్రాల్లో దూసుకొచ్చినా ఆమె నటించిన చిత్రాల్లో ఎక్కువ శాతం విఫలం చెందడంతో బాధ పడుతుంది. ఈ విషయమై మాట్లాడుతూ సినిమా సక్సెస్ కావాలంటే కథ బాగుండాలి. నిర్మాత, దర్శకులు కథంతా హీరోల చుట్టూ తిప్పుతూ తమవి గ్లామర్ డాల్స్‌గా మిగిల్చి వేస్తున్నారని చెబుతోంది. సుభాష్ చంద్రబోస్

జెనీలియా

చిత్రం ఫ్లాప్ పట్ల తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేసింది. ఇకనైనా ఆచితూచి సరైన పాత్రల్ని ఎన్నుకొంటానని ప్రకటించింది. సుభాష్ చంద్రబోస్ చిత్రం గూర్చి మాట్లాడుతూ, కథ నాకు వివరించిన తర్వాత నేను ఆ పాత్రను ఒప్పుకొన్నాను. తర్వాత కథ మార్చి వేశారు. ఆ పరిస్థితుల్లో ఏం చెయ్యగలను? నా పాత్రని కేవలం పాటలకే పరిమితం చేశారు. ఇక నుంచి నిర్మాణ సంస్థ పెద్దదా? చిన్నదా? అని కాకుండా నా పాత్ర మంచిదా? కాదా? అనే ఆలోచిస్తానంది. అగ్రహీరోల రొమాన్స్ ఒలక బోయటం గూర్చి చెబుతూ వయస్సుని కెమెరా ముందు దాచలేరు. నేను కుర

కొరవ 11వ పేజీలో

హాస్య పాత్రలూ పోషిస్తా

హీరోయిన్లంటే అందాల కను విందు చేస్తూ హీరోలతో పాటలలో గెంత టమేనా? హాస్య పాత్రలు చేయకూడదా? దీనికి రమాప్రభ, మనోరమ, శ్రీలక్ష్మినే అయి వుండాలా? అవసరం లేదు, హీరో యిన్‌గా వుంటూనే హాస్యాన్ని పండించ వచ్చంటున్నది ఆసిన్. చిరంజీవి వంటి హీరోలు కూడా కామెడీ చిత్రాలు చేశారు. మరి హీరోయిన్లకు ఎందుకు ఆ ఛాన్స్ ఇవ్వరు? నేను కామెడీని గ్లామర్‌తో కలగలిపి అమోఘంగా పండిస్తాను. నా మనసులో

ఆసిన్

కోరిక తెలుసుకొని తమిళ చిత్రం గజనీలో కె.ఆర్.మురుగుదాస్ మంచి పాత్ర ఇచ్చారు. కామెడియన్స్ లేని లోటును నేను పూర్తి చేశానని సంతృప్తి వ్యక్తం చేశారు అంటున్నది ఆసిన్. తెలుగులో అంతగా బిజీ కాకపోవడానికి కారణాలు వివరిస్తూ మళయాళ, తమిళ, తెలుగు భాషలు మూడింటిలోనూ చెయ్యాలన్నదే తన కోరికని అందుకనే ఏడాదిలో మూడు భాషల్లోనూ కనీసం ఒక్కొక్క సినిమా వుండేలా ప్లాన్ చేసుకొంటున్నానని అంటున్నది.

పాపం శ్వేత! జానంటే కాదనిలే! భలే గుందిలే విలన్‌గా రీమాసేన్

కసౌటీ జిందగీ క్యా సీరియల్ చూసే ఎవరైనా అందులో నటిస్తున్న అందమైన జంట శ్వేత తివారీ, సెజాన్‌ఖాన్‌లను మేడ్ ఫర్ ఈచ్ అదర్‌లా వుంటారంటారు. శ్వేత వివాహిత. బిడ్డ తల్లి. అయినా శ్వేత అలా కన్పించదు. అందం, అభినయం కలగలిపి మంచినటిగా పేరు తెచ్చుకొంది. ఏడాదిన్నర కాలంగా ఖాన్‌తో సన్నిహితంగా వుంటోంది. ఇద్దరూ నెలల తరబడి ప్రేమికులుగా నటించడం వల్ల బాడీ కెమిస్ట్రీ వాళ్లను సహజంగానే దగ్గర చేసిందంటారు. అయితే నిజానికి శ్వేత తన కష్టాన్ని ఖాన్ దగ్గర చెప్పుకొని సేద తీరేది అనేది ఇంకో వార్త. శ్వేత భర్త ఆమె షూటింగ్‌కు వెళ్లే ముందు కూడా తన్నే వాడట. అతడి శాడిజాన్ని హింసను భరిస్తూ, పిల్ల ఆలనా పాలనా చూసుకొని షూటింగ్‌కి వచ్చేదట. ఖాన్, శ్వేత ఆలు మగలు అయినట్టేనని అంతా అనుకుంటున్న తరుణంలో అతను శ్వేతను ఛీకొట్టాడు. కారణం ఏమిటంటే, శ్వేత మరొక నటుడితో రాసలీల సాగిస్తూ వుండగా తను కళ్లారా చూశానంటున్నాడు. శ్వేత మాత్రం నేను సతిని, నా దగ్గరకు సహోదర నటులు అనేక పనుల మీద

కొరవ 11వ పేజీలో

సాధారణంగా ఇద్దరి అభిరుచులు, ఆలోచనలు, మనస్తత్వాలు కలిసినప్పుడే అబ్బాయి, అమ్మాయి ఒకరంటే ఒకరు ఇష్ట పడతారు. ప్రేమలోకి దిగుతారు. జంటగా మారాలనుకొంటారు. కాని దీనికి భిన్నంగా, "కాదంటే ఔననిలే" చిత్రంలో ఓ అమ్మాయి, ఓ అబ్బాయి ప్రేమాయణం సృష్టిస్తారు. ఈ ప్రేమ కొత్త కోణంలో పయ నిస్తుంది. వింత సన్నివేశాలను కల్పి స్తుంది.

రఘురాం (వంశీకృష్ణ), ప్రవాస భారతీయ యువకుడు. అతని తల్లితండ్రులు (సుమన్, ఉమామహంతి) అమెరికాలో వుంటారు. అతను మన దేశంలో ఇంజనీరింగు చివరి సంవత్సరం చదువుతుంటాడు. ఆడ పిల్లలతో సరదాగా తిరుగుతుంటాడు. అది అతనికి అమెరికాలో అలవాటైంది. అక్కడ ఐదుగురు అమ్మాయిలతో సరదాగా, స్నేహ పూర్వ కంగా తిరిగేవాడు. అతను చదువుతున్న కాలేజీలోనే సింధు (నవీన) అనే అమ్మాయి చదువుతూ వుంటుంది. ఆమె మధ్య తరగతి కుటుంబానికి చెందినామె. ఆమె తల్లితండ్రులు (గిరిబాబు, కవిత) తెలు గింటి సంప్రదాయాలను ఆచరించేవారు. ఒక రోజు రఘురాం, సింధును చూస్తాడు. బలవంతం మీద ఆమెను తన మోటారు బైక్ మీద కూర్చో బెట్టుకుంటాడు. బీచ్‌కు తీసుకపోతాడు. కలిసిమెలిసి తిరుగు తారు. ఇకఇకలు, పకపకలు, ఒకరి మీద ఒకరు ఒరిగిపోయే కదలికలు. ఆటా, పాటాతో కూడిన వారి ఆనందాశియాన్ని చూసిన వారంతా వారిద్దరూ ప్రేమించు కున్నారనుకుంటారు. అతని మీద మనసు పొంగిన సింధు నేను నిన్ను ప్రేమిస్తున్నానని, మని

చిత్ర సమీక్ష

గ్రిద్దలూరు గోపాలరావు

ద్దరం పెళ్లి చేసుకుందామని అతనికి చెప్పింది. ఆమె మాటకు చలించిన రఘురాం, నేను నిన్ను స్నేహ భావంతోనే చూశాను. నిన్ను నేను ప్రేమించలేదు. అమ్మాయిలతో నేను స్నేహ పూర్వకంగా తిరుగుతుంటాను. అంతేకాని నేను ఎవ్వరి మీద ప్రేమ పెంచుకోనని చెప్తాడు. ఆమె అతన్ని పూర్తిగా ప్రేమిస్తుంది. అతని ప్రేమ పదులుకోలేక అతని ప్రేమను సాధించేందుకు కోర్టులో కేసు వేస్తుంది. అతను కోర్టు బోనులో నిలబడతాడు. ప్రేమ పొందటం కోసం కోర్టు కెక్కడం అక్కడి లాయర్లకు, జడ్జికి వింతగా తోస్తుంది. వారిద్దరి ప్రేమ విషయాలు విన్న జడ్జి మీ ఇద్దరూ వాదించుకొని ఒక నిర్ణయానికి రావలసిందిగా వారికి చెప్తాడు. వారిద్దరి మధ్య వాదన సాగుతుంది. నాది స్నేహమే కాని ప్రేమ కాదని అందువల్ల నిన్ను వివాహమాడేది లేదని అతను వాదిస్తాడు. నువ్వు నాతో చాలా చనువుగా, ఆప్యాయతతో, ఆలింగనాలతో ప్రవర్తించావు కాబట్టి నేను నిన్ను మనసు నిండుగా ప్రేమించాను. మనిద్దరి పెళ్లికి మా తల్లితండ్రుల అభ్యంతరం లేదు. మీ తల్లితండ్రులను ఒప్పించి మనిద్దరం పెళ్లి చేసుకుందామని

కొరవ 11వ పేజీలో

చిత్రం సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన రీమాసేన్ ఒకటి రెండు చిత్రాల్లో ఒంటి విరుపులతో మంచి గుర్తింపు తెచ్చుకొన్నా, ఆ తర్వాత ఆఫర్లు లేకుండా చేసుకొంది. తమిళనాడు వెళ్లిన రీమాసేన్‌కు అక్కడా అవకాశాలు వచ్చినట్లే వచ్చిపోయాయి. దీనికి రీమాసేన్ ప్రవర్తనే కారణమంటున్నారు. డబ్బుల కోసం మంకు పట్టు పడుతుందని, దీంతో చిరాకు వేసి ఎవ్వరూ తీసుకోవడం లేదని ప్రచారం జరిగింది. ఇప్పుడు ఏ అవకాశాలు లేక తమిళంలో శింబు నటిస్తున్న పల్లవన్ చిత్రంలో లేడీ విలన్‌గా నటిస్తోంది. అదేమంటే నరసింహలో రమ్యకృష్ణ చెయ్యలేదా? ఎంత పేరు వచ్చింది? ఆమె హీరోయిన్ ఇమేజ్‌కి ఏం డ్యామేజ్ జరగ

కొరవ 11వ పేజీలో

CAR ZONE
మీ కార్లకు కావాల్సిన A to Z ఎక్స్‌ట్రా ఫిట్టింగ్స్‌తో పాటు Sun Control Film, ఆడియో సిస్టమ్స్, సెంట్రల్ లాకింగ్, Power Windows, Company Seat Covers సరసమైన ధరలకే లభించును.
Current Office Centre, Opp: Andhra Bank, Dargamitta, Nellore. Ph: 5529991, Cell: 94406 91303

వారఫలాలు

తేది 25-6-2005 నుంచి 1-7-2005 వరకు మీనంలో రాహువు, కుజుడు; మిథునంలో రవి; కర్కాటకంలో శని, బుధుడు, శుక్రుడు; కన్యలో కేతువు, గురువు; మకర, కుంభ, మీన, మేష రాశులలో చంద్రుడు సంచరిస్తారు.

మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1 పాదం)

ఆరోగ్య విషయంలో; ఆర్థిక వ్యవహారాల విషయంలో జాగ్రత్త అవసరం. వృత్తి, వ్యాపార, ఉద్యోగాలలోని వారికి ఆదాయం బాగున్నా అనవసర ఖర్చులు కూడా ఎక్కువగా వుంటాయి. కుటుంబ వ్యవహారాలలో జీవిత భాగస్వామితో, పిల్లలతో విభేదాలు వస్తాయి. అధికారుల సహాయం బాగుంటుంది. పెళ్లి ప్రయత్నాలు నిదానమవుతాయి. వారాంతంలో శుభవార్త వింటారు. రుణ సౌకర్యాలు పొందుతారు. రాజకీయంగా ప్రత్యర్థుల బాధ వుంటుంది. వత్తిడి ఎక్కువగా వుంటుంది. షేర్లు, పెట్టుబడులకు మంచి సమయం. దైవ కార్యాలలో పాల్గొంటారు.

వృషభం

(కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశీర్ష 1,2 పాదాలు)

రాబడి వల్ల ఆర్థిక స్థితి బాగుంటుంది. కుటుంబ వ్యవహారాలలో సభ్యులతో విభేదాలుంటాయి. అనుకున్న పనులకు ప్రతికూలత వుండదు గాని అనుకూలత నిదానం. ఉద్యోగులు మంచి సమర్థత ప్రదర్శిస్తారు. అధికార వర్గ సహాయం, పలుకుబడి బాగుంటుంది. వృత్తి, వాణిజ్యాలలో పెట్టుబడుల వల్ల మేలు జరుగుతుంది. పెళ్లి వంటి కార్యాల ప్రయత్నాలు ముమ్మరంగా వుంటాయి. దూర ప్రాంత ప్రయాణాలు, పిల్లల విద్యా, ఆరోగ్య పరమైన ఖర్చులు ఏర్పడతాయి. అవసరాలకు డబ్బు అందుతుంది. విద్యార్థులకు మంచి ప్రగతి వుంటుంది.

మిథునం

(మృగశిర 3,4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పాదాలు)

స్థిరాస్తుల వల్ల ఆదాయం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాలలో ఆదాయం పెరుగుతుంది. అనుకున్న పనులు నెమ్మదిగా సాగుతాయి. పెట్టుబడుల విషయంలో, క్రయవిక్రయాలలో నిర్ణయాలు జరుగుతాయి. అవసరాలకు డబ్బు అందుతుంది. ఆడంబరాలకుగాను ఖర్చులు పెరుగుతాయి. బంధుమిత్రుల సహకార, సహాయాలు పొందుతారు. వుద్యోగార్థులకు అవకాశాలు బాగుంటాయి. కుటుంబ సౌఖ్యం బాగుంటుంది. బాకీలు స్వల్పంగా లభిస్తాయి. ఆరోగ్య విషయంలో శ్రద్ధ అవసరం.

కర్కాటకం

(పునర్వసు 4 పాదం, పుష్యమి, ఆశ్లేషలు)

వ్యవహారాలన్నీ నిదానంగా సాగుతాయి. నిర్ణయాలు జాగ్రత్తగా తీసుకోవాలి. రాబడి, ఖర్చు సమానంగా వుండి కొంత నిరుత్సాహంగా వుంటుంది. కుటుంబంలో సమస్య ఒకటి కలిగి ఖర్చు పెరుగుతుంది. వ్యవసాయ, వ్యాపారాలలో ప్రోత్సాహం వుండదు. కొన్ని అనవసర విషయాలలో తలదూర్చే అవకాశముంది. వుద్యోగులు ఇతరులతో గౌరవప్రదంగా మెలగాలి. అధికారుల కర్కశత్వం ఎక్కువగా వుంటుంది. ఆరోగ్యం కూడా సరిగా వుండదు. శుభకార్య ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతాయి. హామీలు, జామీనులు ఇవ్వడంలో చిక్కులుంటాయి.

సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం)

ఆర్థిక, వ్యవహార, శుభకార్య ప్రయత్నాలు స్తబ్ధతగా వుంటాయి. కుటుంబ సభ్యుల ఆరోగ్యం గూర్చి ఆందోళన వుంటుంది. రావలసిన బాకీలు రావు. వుద్యోగ నిర్వహణ సామాన్యంగా సాగుతుంది. అధికారుల వేధింపులుంటాయి. మనస్తిమితం సరిగా వుండదు. అనవసర ఖర్చులు, వస్తు నష్టం, గాయాలు రుగ్మతలు బాధిస్తాయి. ఆర్థికంగా పరిస్థితి సామాన్యంగా వుంటుంది. వుద్యోగార్థులకు పనులు జరగవు. విద్యా ప్రగతి బాగుంటుంది. ప్రభుత్వ సహాయం, లోన్లు లభిస్తాయి. రాజకీయ పరపతి బాగుంటుంది.

కన్య

(ఉత్తర 2,3,4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు)

వ్యాపార భాగస్వామ్యంలో దిగడం, వ్యాపారాభివృద్ధి ప్రయత్నాలు జరుపుతారు. అయితే నిర్ణయాలపుడు జాగ్రత్త అవసరం. పనులు చేసేటపుడు మానసికాందోళనలుంటాయి. స్థిరాస్తుల సమస్యలు పరిష్కార దిశగా సాగుతాయి. రుణాలు మంజూరవుతాయి. పెండింగ్ వ్యవహారాలు ముందుకు సాగుతాయి. పిల్లల శుభకార్య ప్రయత్నాలకు మంచి సమయం. విద్యా విషయంగా ప్రగతి వుంటుంది. అధికారుల, మిత్రుల సహకారం బాగుంటుంది. కుటుంబ సౌఖ్యం బాగుంటుంది. శుభవార్తలు వింటారు.

పంచాంగం

ముహూర్తాలు

25తేది శనివారం రా.3.55 గం.లకు వృషభ లగ్నంలో వివాహాలకు, 26తేది ఆదివారం రా.3.44 గం.లకు వృషభ లగ్నంలో వివాహ, గృహ ప్రవేశాలకు, 29తేది బుధవారం రా.3.25 గం.లకు వృషభ లగ్నంలో వివాహాలకు సుముహూర్తాలున్నవి.

జూన్ తిథులు

జ్యేష్ఠ కృష్ణ పక్ష

25 శని చతుర్థి రా.12.40గం.ల వరకు
26 ఆది పంచమి రా.10.15గం.ల వరకు
27 సోమ షష్ఠి రా.8.00గం.లవరకు
28 మంగళ సప్తమి సా.5.55గం.లవరకు
29 బుధ అష్టమి సా.4.10గం.ల వరకు
30 గురు నవమి ప.2.45గం.ల వరకు
1 శుక్ర దశమి ప. 1.50 గం.ల వరకు

స్వయంపాకుల శ్రీనివాసులు, ఎం.ఏ.,

తుల

(చిత్త 3,4పాదాలు, స్వాతి, విశాఖ1,2,3 పాదాలు)

అనుకున్న పనులన్నీ జరగవు. మీకు ముఖ్యులే అడ్డుకొంటారు. ఆదాయం చాలక అవసరాలకు రుణాలు చేస్తారు. వుద్యోగులకు గుర్తింపు, అధికారుల సహకారం బాగుంటుంది. వృత్తి, వుద్యోగాలలో ప్రయాణాలుంటాయి. ముఖ్య బంధువులకు వారం మధ్యలో అనారోగ్యం కలుగుతుంది. చిన్న చిన్న గాయాలు, రిపేర్లుంటాయి. విద్యార్థులకు, వుద్యోగార్థులకు అభివృద్ధి. అనుకూలత వుంటుంది. కొన్ని నిజాలు దాచిపెట్టి మెలగండి, క్షేమం కలుగుతుంది. వ్యాపారాభివృద్ధి ప్రయత్నాలుంటాయి.

వృశ్చికం

(విశాఖ 4పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

వ్యవహారాలలో, విధి నిర్వహణలలో జాగ్రత్త వహించాలి. అధికార వర్గం వల్ల శ్రమ పడతారు. ఉన్నత ఆలోచనలకు విలువ వుండదు. ఆర్థికంగా బాగుంటుంది. పెట్టుబడులు, షేర్ల రంగాలలో అవకాశాలు వస్తాయి. దూర ప్రయాణాలు లాభిస్తాయి. అనుకున్న కార్యాలు కొన్నే జరుగుతాయి. విద్యా పరంగా మంచి ప్రగతి, వుద్యోగ ప్రయత్నాలలో ఉత్సాహం బాగుంటుంది. జాయింట్ వ్యాపారాలు ప్రస్తుతానికి కలిసి రావు. రాజకీయ ప్రాబల్యానికి అడ్డంకులుంటాయి. కుటుంబంలోని వ్యక్తికి ఆరోగ్యం సరిగా వుండదు. శుభ కార్యాలలో పాల్గొంటారు.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1పాదం)

ఖర్చులు పెరిగి ఆదాయం తక్కువగా వుంటుంది. కుటుంబ వ్యవహారాలలో విభేదాలుంటాయి. వ్యాపార విస్తరణ, పెట్టుబడి, షేర్ల రంగాలలో అవకాశాలు సరిగా వుండవు. ముఖ్యులైన వారి వల్లనే సమస్యలు వస్తాయి. దూర ప్రాంతాల నుంచి శుభవార్తలు, విద్యా పరంగా మంచి ప్రగతి వుంటుంది. బంధువుల అనారోగ్య వార్త వింటారు. రాజకీయ ప్రాబల్యం బాగుంటుంది. అనుకున్న పనులు మందకొడిగా సాగుతాయి. కొత్త పరిచయాలు, కొత్త వస్తువులు కొనడం జరుగుతుంది. శుభ కార్యాలలో పాల్గొంటారు. ఆరోగ్యం జాగ్రత్తగా కాపాడుకోవాలి.

మకరం

(ఉత్తరాషాఢ, 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1,2 పాదాలు)

వృత్తి, వాణిజ్యాలలో రాబడి పెరుగుతుంది. వాణిజ్య విస్తరణ జరుగుతుంది. ఆస్తి వివాదాలు, డబ్బు వద్ద పేచీలు సర్దుబాటు జరుగుతాయి. కొత్త వస్తువులు, భూములు, స్థలాలు కొనడానికి నిర్ణయాలు జరుగుతాయి. వుద్యోగ పరంగా జాగ్రత్తగా మెలగాలి. అపనిందలు పైనబడే సూచనలున్నాయి. స్థిర మూర్చలకు, కొత్త వుద్యోగాలకు అవకాశాలున్నాయి. రాజకీయ వర్గాల వారికి ఎదురు దెబ్బలుంటాయి. పెళ్లి ప్రయత్నాలకు అనుకూలం. ఆరోగ్యం కొద్దిపాటి ఇబ్బంది పెడుతుంది. విద్యార్థులకు ప్రగతి బాగుంటుంది. అనుకున్న పనులు ముందు వెనుకగా సాగుతాయి.

కుంభం

(ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిష, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు)

వృత్తి, వ్యాపారాలలో మంచి పోటీ వుండి ఆశించినంత ఆదాయం లభించదు. అనుకోని అవసరాలకు రుణాలు చేయవలసి వుంటుంది. కుటుంబ ఖర్చులు ఎక్కువగా వుంటాయి. చేస్తున్న పనులకు ప్రతిబంధకాలు తొలగిపోతాయి. వుద్యోగులు చక్కని సమర్థత, అధికారులతో మైత్రితో మెలగుతారు. కుటుంబ సభ్యుల మధ్య సహకారం బాగుంటుంది. విద్యార్థులకు మంచి ప్రగతి వుంటుంది. శుభ కార్యాల ప్రయత్నాలలో వెనకబడతారు. వుద్యోగార్థుల ప్రయత్నాలకు అనుకూల సంకేతాలు లభిస్తాయి. రావలసిన బాకీలు కొంత వరకు చేతికందుతాయి. శుభవార్త వింటారు.

మీనం

(పూర్వాభాద్ర 4 పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

వృత్తి, వ్యాపార, వుద్యోగాలలో ఆదాయం బాగుంటుంది. చిన్న చిన్న సమస్యలున్నా సమర్థవంతంగా పరిష్కరించుకొంటారు. సహచరులతో, తక్కువ స్థాయి వ్యక్తులతో వివాదాలు ఏర్పడతాయి. అధికారుల సహాయం బాగుంటుంది. వాహనాలు నడిపేటపుడు జాగ్రత్త అవసరం. దగ్గర దగ్గర ప్రయాణాలుంటాయి. విద్యార్థులకు మంచి అభివృద్ధి, వుద్యోగులకు స్థానమార్పులు వుంటాయి. పెళ్లి ప్రయత్నాలకు సహాయపడతారు. వస్తు నష్టం, డబ్బు పోగొట్టుకోవడం జరుగుతుంది. పలుకుబడులకై ఖర్చులు చేస్తారు.

జనవాణి

3వ పేజీ కొరవ

కాయలు'గా వర్ధిల్లుతుంది. కొన్ని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం నకిలీ పుస్తకాలను ముద్రించే పబ్లిషర్స్‌తో ఒప్పందాలు కుదుర్చుకొని నకిలీ పుస్తకాలు కొనుగోలు చేయడంలో పబ్లిషర్స్‌తో పాటు స్కూళ్ల యాజమాన్యాలు లాభపడుతున్నాయి. వీటికి అడ్డగోలుగా ధరలు నిర్ణయించి పిల్లలకు అంటగడుతున్నారు. నకిలీ పాఠ్య పుస్తకాలను ముద్రించి పాఠ్య పుస్తకాలు కొరత లేకుండా ప్రభుత్వం పాఠశాలలకు సరఫరా చేయాలి. షాపుల్లో విక్రయించకుండా చూడాలి. పుస్తకాలు సకాలంలో అందేలా ప్రభుత్వం, విద్యాశాఖాధికారులు చర్యలు తీసుకోవాలి.

నెల్లూరు *పి.అరుణకుమారి*

వినియోగదారులను దోచుకొంటున్న ట్రాన్స్‌కో!

గతంలో రెండు నెలల కొకసారి విద్యుత్ బిల్లులిచ్చేవారు. ప్రస్తుతం నెలనెలా ఇస్తున్నారు. కాని ఈ బిల్లులు మరీ ఎక్కువగా వుంటున్నాయి. మనం వాడే విద్యుత్ ధార్మికే కాకుండా 12 రకాల అదనపు పద్దుల క్రింద ధార్మికలు వినియోగదారులు చెల్లిస్తూ వస్తున్నారు. ట్రాన్స్‌కో ఇళ్లలో బిగించిన చైనా మీటర్లలో రీడింగు జనానికి అర్థమే కాదు. ట్రాన్స్‌కో దోపిడీ విషయాన్ని ఈ సంస్థ కార్యాలయాలలో ప్రస్తావించినా సమాధానం చెప్పే వారే లేరు.

నెల్లూరు *ఎ.ఎస్.రాములు*

మంచిమాట చెప్పిన ముఖ్యమంత్రి

తెలంగాణా అభివృద్ధి కోసం ప్రత్యేకంగా బోర్డు ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి పేర్కొనడం హర్షణీయం. వేర్పాటు వాదానికి అభివృద్ధి జరగక పోవడమే కారణమన్నారు. చిన్న రాష్ట్రాల ఏర్పాటుతో ఎన్నో సమస్యలు తలెత్తుతాయి. ఉన్న సమస్యలు పరిష్కారం కాకపోగా కొత్త సమస్యలు మీద పడతాయి. తెలంగాణా ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటుకు తాను విముఖత చూపుతున్నట్లు ముఖ్యమంత్రి మాటల్ని బట్టి తెలుస్తోంది. ఆయా ప్రాంతాలు అభివృద్ధి చెందడం ప్రధానం కాని, విడిపోయి చిక్కులు కొని తెచ్చుకోవడం శ్రేయస్కరం కాదు. ఈ దిశగా ముఖ్యమంత్రి, పిసిసి అధ్యక్షుడు తెలంగాణా అభివృద్ధికి ప్రత్యేక బోర్డు ఏర్పాటుకు సన్నాహాలు చేయడం స్వాగతించదగిన పరిణామం.

కావలి *ఎం.సుదర్శన్*

మనుమసిద్ధిని మరిచారు

నెల్లూరును ఏలిన మనుమసిద్ధి మహారాజు పేరును నేతలు, అధికారులు మరచి పోయారు. రాబోయే తరాల వారు మనుమసిద్ధి ఎవరని అడిగే ప్రశ్న ఉత్పన్నమవవచ్చు. దీని వల్ల నెల్లూరులో ఏర్పాటు చేసే ఏదైనా శాశ్వత కట్టడానికి మనుమసిద్ధి మహారాజు పేరు పెడితే బాగుంటుంది.

నెల్లూరు *డాక్టర్ పి.ఆదిలక్ష్మి*

50 ఏళ్ల క్రితం

3వ పేజీ కొరవ

తమ కుటుంబ విషయాల్లో సాధించిన ఐక్యత రాజకీయ భావంలో గూడా చేకూర్చియుంటే యెంత బాగుండేది? అంటాడు మోర్ల యానాదయ్య.

ఉదాసీనం వహిస్తే కుటుంబ గాంభీర్యం చెడి, అనైక్యతకు దారితీసి, బలహీనత చేకూరుస్తుందేమోనని అభిజ్ఞుల హెచ్చరిక –

***

ఎ.సి.రెడ్డి ప్రియాంతరంగికుడు, సిద్ధ హస్తుడు, పొంగూరు ఆదెయ్య శతహస్తాల పనిజేస్తున్నాడు. తమ్ముడు సైన్యాధిపతి వెంకయ్య. జనరల్ పవర్ ఆఫ్ ఆటర్ని మీద అన్న గుర్రం తన గుర్రం రెంటి మీద ఎక్కి అభిమన్యుని వలె పద్మవ్యూహం చీల్చుకొని చొచ్చుక పోతున్నాడు. (వెనక్కు వచ్చే దారి తెలియక తికమక పడవలసి వస్తుందేమో) ఎ.సి. శిష్యుడు స్వతంత్ర సోమిరెడ్డి "ఎప్పుడు తిరగబడ్డా క్రమశిక్షణ చర్య లేకుండా జేస్తాడు గదా" అనే అహంతో వళ్లు విరుచుకొని యుద్ధ రంగంలో శస్త్రాస్త్ర సన్నద్ధుడై నిలబడియున్నాడు. యీర్ష్యానూయలే గాని రాజకీయ దృక్పథం లేని వేమారెడ్డి వెంకురెడ్డి పూర్వ స్నేహితులనంతా చెంగ దోలుకొని కావుపీధి మీద తదేక ధ్యాన నిష్ఠాగరిష్ఠుడై తాత్కాలిక దృష్టితో శాశ్వత ప్రయోజనాన్ని మరచి పనిజేస్తున్నాడు.

ఎ.సి. మాత్రం నిష్పాక్షికుడను, నిర్లేపకుడను, నిరంజనుడను, నిరాకారుడనంటూ – ఆంతరంగికంగా విశ్వరూప ప్రదర్శనం చేస్తున్నాడు.

కర్మచక్షువులకు గాని, జ్ఞాన నేత్రానికి గాని విజయం కనిపించినపుడు, యింత అపవాదం. భరించవలసిన అగత్యమేమా? అని ముందు దృష్టి గల సింహపురి పౌరుడు భావి స్థితిగతుల గూర్చి ఆలోచిస్తున్నాడు.

ఆంధ్ర కాంగ్రెస్ అధ్యక్షుడు

తిరుగుబాటు కార్యక్రమాన్ని వింటూ, అంతరంగికంగా నమ్ముతూ, ఈ అవినీతిని గర్హిస్తే స్వపక్షంలోనే భేదభావనలు వస్తాయే యేంజేతుమురా దేముడా అని మ్రింగలేక, వెళ్లగ్రక్కలేక ద్వైదీభావ తరళితాంత హృదయుడై, అర్ధ నిమాలితాక్షుడై, ఆలోచనా నిమగ్నుడై, భావి కర్తవ్యాన్ని ఆలోచిస్తున్నాడు.

***

కాంగ్రెస్ అభ్యర్థి కోదండరామరెడ్డి రాజబాటను నడుస్తూ, నెహ్రూ – ఢేబర్ ఆశీర్వాదాల తల ధరిస్తూ, దైవబలాన్ని పొందుతూ, నైతిక బలం తన ప్రక్క వున్నందుకు నమోవాకాలర్పిస్తూ అశేష ప్రజానీకం తన్ను ఆశీర్వదిస్తున్నందుకు అవనత శిరస్కుడై నడుస్తూ, విజయ ధంకా మోతవింటూ, సంచరిస్తున్నాడు.

***

బ్రాహ్మణ వివాహ సంబంధాలకు
సంప్రదించండి
ఫోన్: 0861-2316351
e-mail: svsmarriagelinks@yahoo.com

జిలగలా??

4వ పేజీ కొరవ

తున్నాయి. పల్లె ప్రాంతాల నుంచి ఉపాధి కోసం, పిల్లలను చదివించుకోను ఎక్కువ మంది నెల్లూరుకు వస్తుండడంతో ఇళ్ల అద్దె రేట్లు బాగా పెరిగిపోయాయి. నలుగురు కుటుంబ సభ్యులున్న మధ్య తరగతీయులు నెలవారీ తాము తినే ఆహారం కోసం వెచ్చించే మొత్తం కంటే ఇంటి బాడుగలే ఎక్కువ కట్టాల్సి వస్తుంది. కార్పొరేషన్ అయ్యాక బ్రోకర్లు కృత్రిమంగా పెంచిన రేట్లకు ఖాళీ స్థలాలను కొని పలువురు లక్షలాది రూపాయలు నష్టపోయారు. మొత్తం మీద నెల్లూరు కార్పొరేషన్ అయ్యాక ప్రజలకు సుఖాలు కన్నా కష్టా లెక్కువయ్యాయనవచ్చు.

ఎస్పీతో గొడవకు దిగిన పోలీసు నాయకులు

జిల్లా పోలీసు అధికారుల సంఘం నాయకులు ఎస్పీ శివధర్‌రెడ్డితో గొడవకు దిగారు. దీంతో చిర్రెత్తిన ఎస్పీ వారిని ట్రేడ్ యూనియన్ నాయకుల మాదిరి వ్యవహరించ వద్దని హెచ్చరించారు. ఈ గొడవకు దారి తీసిన పరిస్థితులిలా వున్నాయి. నెల్లూరు పోలీసు కార్యాలయంలోని ఆర్మ్‌డ్ రిజర్వు విభాగంలో పనిచేసే ఆర్ఐ శ్రీనివాసులు, ఆర్ఎస్ఐ ప్రసాద్‌లు రిజర్వు కానిస్టేబుళ్లను వేధిస్తున్నారని 50 మంది కానిస్టేబుళ్లను తీసుకొని పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు హరి, కోశాధికారి శేషయ్య ఎస్పీబంగ్లాకు వెళ్లారు. ఎస్పీ వీరికి మొదట ఇంటర్వ్యూ ఇవ్వలేదు. 45 నిమిషాలు దాటాక నలుగురైదుగురిని మాట్లాడను తన ఛాంబర్‌కు పిలిపించారు. పోలీసు అధికారుల సంఘం నాయకులు లోనికి ప్రవేశించగానే ఈ వ్యవహారం



ప్రజా విజ్ఞప్తుల దినోత్సవంలో అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ ఎం.రవిచంద్ర

మొత్తం నాకు తెలుసు, మీరు మాట్లాడ నక్కరలేదని ఎస్పీ అనగానే పోలీసు అధికారుల సంఘం నాయకులు చిన్నబోయారు. అయితే తాము చెప్పాలనుకున్న విషయాలను ధైర్యంగా ఎస్పీకి చెప్పే వచ్చారు. రిజర్వు ఆర్ఐ, ఎఎస్ఐ డ్యూటీల విషయంలో అవినీతికి పాల్పడుతున్నారని, హైవే మొబైల్ డ్రైవర్‌గా వెళ్లాలంటే రెండు వేల రూపాయలు లంచంగా ఇవ్వాల్సి రావడం సిగ్గు చేటన్నారు. పోలీస్ వాహనాలకు పోసే డీజిల్ పీరు త్రాగేస్తున్నారని, విఐపి, వెఐపీలకు గన్‌మెన్ డ్యూటీలు వేయను లంచమడగడం దారుణమన్నారు. దీంతో ఎస్పీ - పోలీసు అధికారుల సంఘం, కార్మిక సంఘం కాదని చెప్పడంతో ఇరువురి మధ్య వాదోపవాదాలు జరిగాయి. రిజర్వు పోలీసు విభాగం అవినీతి మయమై పోయింది. ఇప్పటికైనా ఎస్పీ ఈ విభాగ ప్రక్షాళనకు నడుం బిగించాల్సి వుంది.

గృహ నిర్మాణ శాఖ పనితీరు బాగోలేదు

జిల్లాలో గృహ నిర్మాణాలను వేగవంతం చేసేందుకు సైనికుల్లా పనిచేయమని ఎపి రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఛైర్మన్ డి.రాజేశ్వరరావు పిలుపునిచ్చారు. 20తేది గోల్డన్ జూబ్లీ హాల్‌లో గృహ నిర్మాణ శాఖ డిఇఇలు, ఎఇలు, వర్క్ ఇన్‌స్పెక్టర్లతో జరిగిన సమీక్షా సమావేశంలో మాట్లాడారు. నెల్లూరు, గూడూరు, కావలి మునిసిపాలిటీల్లో పట్టణ గృహ నిర్మాణాలు, వాంబే గృహాలు, రాజీవ్ గృహకల్ప గృహాలు పెద్ద ఎత్తున చేపట్టాలని సూచించారు. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలతో పోలిస్తే జిల్లాలో పట్టణ గృహ నిర్మాణాల పరిస్థితి మందకొడిగా వుందన్నారు. నెల్లూరులో వర్క్ ఇన్‌స్పెక్టర్లు ఇంటింటి ప్రచారం చేపట్టి పట్టణ గృహ నిర్మాణం, వాంబే గృహాలు, రాజీవ్ గృహకల్ప గృహాల లక్ష్యాలను అధిగమించాలన్నారు. గృహ నిర్మాణ సంస్థ కాంట్రాక్టర్లతో ప్రమేయం లేకుండా రాజీవ్ గృహకల్ప పథకం క్రింద ఒక బ్లాకును 24 లక్షల రూపాయలతో నిర్మించడానికి చర్యలు చేపట్టి మూడు నెలల్లో పూర్తి చేసి మోడల్‌గా తీర్దిదిద్దాలని సూచించారు. రాజీవ్ గృహకల్ప కార్యక్రమానికి మరింతగా ప్రజల నుంచి అభ్యర్థనలు తీసుకొనేందుకు మరొకసారి అవకాశం ఇచ్చి దరఖాస్తు గడువు పొడిగించాలని సూచించారు. రాపూరు ఎమ్మెల్యే రామనారాయణ రెడ్డి, గృహ నిర్మాణ సంస్థ డైరెక్టర్ హరిబాబు యాదవ్, హౌసింగ్ డిఎం వెంకట రెడ్డి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

నైట్‌బీట్

4వ పేజీ కొరవ

పెరుగుతున్నా కొనుగోలుకు ఏ మాత్రం వెనుకాడడం లేదు. టివిఎస్ మోపెడ్, విక్టర్, హీరోహోండా స్లెండర్, సిబిజెడ్, సిడి డాన్, సిడి 100, పల్సర్, యమహా, బజాజ్ గ్రూపు విడుదల చేస్తున్న రకరకాల ద్విచక్ర వాహనాలు లక్షకు పైగా ప్రతియేడాది నెల్లూరు నగరంలోని షోరూంలలో అమ్ముడవుతున్నాయి. ద్విచక్ర వాహనాలు 25వేల నుంచి లక్ష రూపాయలు రేటు పలుకుతున్నా ఫైనాన్స్ కంపెనీల సహకారం కొంతమంది, మరికొందరు సొంతంగా కొనేస్తున్నారు. ఎప్పటికప్పుడు వస్తున్న కొత్త మోడల్ వాహనాలు నెలలో 250 దాకా నగరంలో అమ్ముడు పోతున్నాయి. మహిళలు, విద్యార్థినులు కూడా స్ప్లెండర్ హోండా, హోండా ఆక్టివా, టివిఎస్ స్కూటి వాహనాలు బాగా కొంటున్నారు. ఆటోలు, రిక్షా ఛార్జీలతో పోలిస్తే ద్విచక్ర వాహనాలతో ఖర్చు, సమయం రెండూ కావడంతో ఇవి నిత్యావసరాలుగా మారాయి. నగరంలో బజాజ్, హీరోహోండా, టివిఎస్ కంపెనీల పెద్ద షోరూంలున్నాయి. ఎప్పటి కప్పుడు వచ్చే కొత్త మోడల్ వాహనాలు తీసుకోవడంలో జంట నగరాలు, విశాఖ, విజయవాడవాసుల తర్వాత నెల్లూరీయులు ముందుండడంతో నగరంలో 70 శాతం గృహాల్లో ద్విచక్ర వాహనాలున్నాయనవచ్చు.

కుక్కల బెడద

4వ పేజీ కొరవ

చింది. కాని ఇక్కడకు కుక్కలను వ్యాన్లలో తీసుక వెళ్లను రోడ్డు సౌకర్యం లేదు. దీనికోసం రెండు లక్షల రూపాయల ఖర్చవుతుందని నెల్లూరు మండల ఇంజనీర్లు అంచనాలు రూపొందించారు. నీటి సౌకర్యానికి మరో 50వేలు ఖర్చు పెడితే కుక్కలన్నింటిని పట్టి ఇక్కడ పెట్టి ఆపరేషన్లు చేసి, ఎఆర్‌వి ఇంజక్షన్లు వేయించవచ్చు. కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే కుక్కలకు ఇక్కడే ఆహార వసతితో పోషించవచ్చు. వీటన్నింటికి మూడు లక్షల రూపాయల నిధులు చాలు. ఈ పని కార్పొరేషన్, పాలకులు చేయక నగర ప్రజలను కుక్కల చేత కరిపిస్తున్నారు.

ప్రచారనిధి

4వ పేజీ కొరవ

ఆపరేషన్ చేయించుకొన్న రోజు మినహా మరుసటి రోజు నుంచి మహిళలు, పురుషులు తమ దైనందిన కార్యక్రమాల్లో పాల్గొనవచ్చు. కాని వైద్య ఆరోగ్య శాఖలో కుటుంబ నియంత్రణ విభాగంలో సోంబేరుల కట్ట ఎక్కువయ్యింది. దీంతో జిల్లాలో ఈ ఆపరేషన్లు చేయించే లక్ష్య సాధనలో రాష్ట్రంలో బాగా వెనుకబడి పోయింది.

లీమాసేన్

9వ పేజీ కొరవ

లేదుగా? అంటున్నది. తనకు సూట్ అయ్యే ఏ పాత్రలైనా చేస్తానని అయితే తను డబ్బు మనిషని దుష్ప్రచారాన్ని గిట్టని వాళ్లు చేస్తున్నారంది. అయితే ఎవర్రూ దేశ సేవ కోసం నటించరని డబ్బు కోసమేనని తెగేసి చెప్పింది.

బి.సరోజాదేవి అంతదాన్ని అవుతాను

పాతతరం నటి బి.సరోజాదేవి అంత పేరు తెచ్చుకోవాలన్న ఆశాభావాన్ని యువనటి లక్ష్మీరాయ్ వ్యక్తం చేసింది. ఇటీవల ఈమె నటించిన 'కిల్క్క సతర' చిత్రం మంచి గుర్తింపు తెచ్చి పెట్టింది. సరోజాదేవి రోజుల్లో హీరోయిన్ల ముఖ సౌందర్యం చూసేవారు. ఇప్పుడు శరీర సౌందర్యం కూడా చూస్తున్నారు. అప్పటికీ, ఇప్పటికీ ఎంత తేడా వచ్చిందో చూడండి. ఇప్పుడు నటకౌశలం ఒక్కటే చాలడం లేదని, సినిమా రంగాన్ని చదివేసినట్లు చెబుతుంది. తనకు సరోజాదేవిలా ముఖారవిందం, శరీర సౌందర్యం కూడా వున్నాయని చెబుతూ గ్లామర్, పెరఫార్మెన్స్ వున్న పాత్రలు రెండూ చేస్తానని చెబుతుంది. తనకు చిన్నప్పుడు చరిత్ర పాఠాలు అంటే మహా భయం అని, కానీ సినిమాల్లోకి వచ్చాక సినిమా చరిత్ర మాత్రమే గాక మన సంస్కృతి, చరిత్ర కూడా తెలుసుకోవాలన్న ఆసక్తి పెరిగిందని లక్ష్మీరాయ్ చెప్పింది. ఈ మధ్య మహాబలిపురం వెళ్లి



బుద్ధి కళానిలయం 20వ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన నాటకోత్సవాల్లో ప్రథమ బహుమతి పొందిన ఆల్ఫ్రెడ్ నాటిక ప్రదర్శకులకు బహుమతులందిస్తున్న అత్మకూరు ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్య నాయుడు. ప్రక్కన కళానిలయం అధ్యక్షుడు రమణయ్య యాదవ్ వున్నారు.

అక్కడ సుందర దృశ్యాలు, తవ్వకాలు, పల్లవ రాజుల శిల్ప అభిరుచి తెలుసుకున్నానని చెప్పుకొచ్చింది.

సర్దుకోక తప్పడం లేదు

పెళ్లిసందడి, వినోదం చిత్రాలలో నటించి ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు తెచ్చుకొన్న హీరో యిన్ రవళికి ఆ తర్వాత మంచి అవకాశాలే రాలేదు. చెన్నై నుంచి హైదరాబాద్ వచ్చినా అవకాశాలు దొరకక స్టార్స్‌గా అంతగా పేరులేని వారి ప్రక్కన నటిస్తుంది. ఇదే విషయాన్ని ఆమెనడిగితే అలా చేయాల్సి వస్తున్నందుకు బాధగా వుంది. మొహమాటం వల్ల కొన్ని, క్యారెక్టర్ నచ్చడం వల్ల మరికొన్ని చేయాల్సి వస్తోంది. ఒక్కోసారి కొంతమంది వచ్చి మీరు చేయడం వల్ల మా సినిమాకు ప్లస్ అవుతుంది అంటూ అభ్యర్థిస్తుంటారు. ఇలా రకరకాల కారణాల వల్ల ఒక్కోసారి కొన్ని పాత్రలు వేయాల్సి వస్తుందంది.

అందాలు

9వ పేజీ కొరవ

దాన్ని కాబట్టి కుర్రదానిగానే కన్పిస్తాను. ఇక నుంచి యువ హీరోలతోనే నటిస్తాను. అగ్ర హీరోలు వయసుని దాచుకోవడానికి తిప్పలు పడుతూ యంగ్ హీరోయిన్స్‌తో రొమాన్స్‌కు ప్రయత్నించడం వెగటు పుట్టించే వ్యవహారమంది.

నమ్మండి

9వ పేజీ కొరవ

గ్లిజరిన్ అవసరం లేకుండా కన్నీళ్లు రప్పించగల నటిని షబానా అజ్మీలో చూశా. మళ్లీ ఇప్పుడు సలోనీని చూస్తున్నానని కితాబునిచ్చాడు. ఇంకేం... సెంటిమెంట్ సీన్లున్న సినిమాలలో సలోనీని తీసుకొంటే సరిపోతుందంటున్నారు ఫిల్మ్ నగర్‌లోని ఔత్సాహికులు.

స్పీడ్‌గా

9వ పేజీ కొరవ

డిస్కస్ చేస్తున్న విభాగం ఇదే. నాకు ఎంతోమంది అభిమానులున్నారు. వారి దగ్గర నుంచి రోజూ వేలాది ఇ-మెయిల్స్ వస్తాయి. అన్నిటికీ మిస్ కాకుండా జవాబు ఇస్తాను. ఎవరినీ నిరాశపర్చను. ఈ కాలం అమ్మాయిలు స్పీడ్‌గా వుంటేనే దూసుకెళ్లగలుగుతారంటుంది శ్రియారెడ్డి. ఈమె సలహా పాటిద్దామా?

పాపం శ్వేత

9వ పేజీ కొరవ

వస్తుంటారు. అంత మాత్రానికే అనుమానపడితే ఎలా? ఇన్నాళ్లలో అతడు అర్థం చేసుకున్నది ఇదేనా? అంటున్నది. అయినా ఖాన్ అప్పటికీ ఇప్పటికీ ఒక మంచి మిత్రుడని అంతకుమించి అతడిని వేరుగా చూడలేదని ప్రకటించింది.

చిత్రసమీక్ష

9వ పేజీ కొరవ

ఆమె వాదిస్తుంది. కాని అతను ఆమెను పెళ్లి చేసుకునేందుకు అంగీకరించడు. ఇంతలో అమెరికాలో వున్న అతని తల్లితండ్రులు వస్తారు. విషయం తెలుసుకొని ఆ అమ్మాయి పట్ల అభిమానం పెంచుకుంటారు. అతన్ని పెళ్లికి ఒప్పిస్తారు. అతను అంటే రఘు, ఆమె అంటే సింధు ఒకటవుతారు.

కథ ఎం.అనంతకుమార్ వ్రాశాడు. స్నేహం, ప్రేమల నేపథ్యంలో సాగుతుంది. పాశ్చాత్య వాతావరణం మనదేశంలో విస్తరించుకోవటంతో అమెరికా వగైరా దేశాల్లాగే అమ్మాయిలు, అబ్బాయిలు కలిసి మెలిసి తిరగటాలు, మెలికలు తిరుగుతూ నృత్యాలు చెయ్యటాలు, ఈ విచ్చలవిడి సంబంధాన్ని కొందరు యువతీ యువకులు కేవలం స్నేహబంధమే నంటారు. కొందరు అందులో ప్రేమ ఇమిడి వుందంటారు. అలా యువతీ యువకులు స్వేచ్ఛగా తిరుగుతూ వుంటే చూపరులకు వారు ప్రేమికులుగా తోస్తుంది. ఈ విషయం మీద కథ సాగుతుంది. యువతీ యువకులు కలిసి మెలిసి తిరగటంలో స్నేహం కంటే, ప్రేమే ముఖ్యంగా వుండాలని ఈ కథ నిర్ణయిస్తుంది. చిత్రం ప్రథమార్ధం వినోదంగా సాగుతుంది. ద్వితీయార్ధం మంచి మలుపు తిరుగుతుంది.

కోర్టు సీను వింతగా, ఆకర్షణీయంగా సాగుతుంది. రఘు, సింధు వాదనలు చక్కగా కుదిరాయి. ఈ సన్నివేశంలో అనంతకుమార్ మాటలు పట్టుగా అమరాయి. దర్శకుడు అవినాష్ చిత్రాన్ని చక్కగా నడిపించాడు. ముఖ్యమైన రఘు, సింధు పాత్రలను బలంగా మలిచాడు. నిర్మాత కోగంటి రామకృష్ణ కొత్త నటీనటులకు స్థానం కల్పించాడు. సంగీత దర్శకుడు సత్యం కూడా కొత్తవాడే. సంగీతం కమ్మగా వుంది. నటీనటులంతా గొప్పగా నటించారు. వైవిధ్యమైన ఈ ప్రేమ కథలో యువతకు నచ్చే అంశాలు చాలావున్నాయి. చిత్రం అందరికీ నచ్చుతుంది.

జమీన్‌రైతు
వెంకటరమణ విలాస్ మిద్దెపై, పాగాతోట, నెల్లూరు. ఫోన్: 2327354
చందా
సంవత్సరానికి రూ.150లు
విదేశాలకు రూ.850లు
చందా ఎండీ/డీడీ ద్వారా మాత్రమే పంపండి చెక్కులు స్వీకరించబడవు

Registered : RN 1156 / 57 No. PMG / VJ / 9 - 8 / 03

అన్ని వైపుల నుంచి వత్తిడితో...


మాట మార్చిన చంద్రశేఖరరావు



టిఆర్ఎస్ అధ్యక్షుడు చంద్రశేఖర రావు తన నోటితో తాను రెండు నిజాలు ఒప్పుకున్నాడు. మొదటిది – హాంఫట్ మంత్రం చదివితే తెలంగాణా రాదు; అందుకు పార్లమెంటులో శాసనం తయారు కావాలి అనేది. రెండవది – శాసనం తయారు కావడానికి కొంత వ్యవధి అవసరం అన్నది. ఇవి రెండూ దేశం రాష్ట్రాల విభజన మీద కనీసపాటి అవగాహన వున్న వారికెవరికైనా ఎంతో కాలం ముందుగా తెలిసిన నిజాలు. కానీ ఇంత కాలం ఆయన కానీ, ఆయన సర్వ సైన్యాధ్యక్షుడైన నరేంద్ర కానీ వాటిని ఒప్పుకోవడానికి సుతరామూ అంగీకరించలేదు. తాము గట్టిగా కేక వేస్తే తెలంగాణా వచ్చేస్తుందని; సోనియా సరే అంటే రాష్ట్ర పటంపై గీతలు గీసేయవచ్చునని జనాన్ని మాయ చేస్తూ వచ్చారు. ఈ దొంగ నాటకం ఎంతో కాలం సాగదని వారికి ఇప్పుడు అర్థమైనట్లుంది.

ఇప్పుడైనా కెసిఆర్ అంత సులభంగా తన తప్పు ఒప్పుకుని వుండేవాడు కాదు; కానీ, పరిస్థితులు అట్లా ముందుకు నెట్టాయి ఆయన్ను. టిఆర్ఎస్ పార్టీ గ్రహాలు, చంద్రశేఖరరావు జాతక చక్రాలు వక్రంగా నడుస్తున్నాయి ఇప్పుడు. ఆ గ్రహాలు గతి తప్పడానికి మొదటి కారణం – నక్సలైట్ల సమస్య. రాష్ట్ర ప్రభుత్వంతో చర్చల నాటకానికి తెరపడిన తర్వాత – నక్సలైట్లు ఎంచుకున్న వ్యూహం టిఆర్ఎస్‌ను వత్తిడికి గురిచేయడం. జూన్ 15తేది లోపు తమ మాట విని టిఆర్ఎస్ మంత్రులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తమ తమ పదవులకు రాజీనామా చేయకుంటే చంపుతామని బెదరించారు నక్సలైట్లు. దానివల్ల మంత్రులు, ఎమ్మెల్యేల ప్రాణాలకు ప్రమాదం లేదు. వారు క్షేమంగా పోలీసు పహారాలో, హైదరాబాద్ సిటీలో కాలక్షేపం చేయగలరు. కానీ, జిల్లా కేంద్రాలలో, గ్రామాలలో వుండే వారికి ఎటువంటి రక్షణ వుండదు. తమ గడువు ముగియగానే చంపడం మొదలు పెట్టారు నక్సలైట్లు. అట్లా జరిగిన దుర్ఘటనలు స్వల్ప సంఖ్యలోనే వున్నప్పటికీ – దాని ప్రభావం మాత్రం మొత్తం టిఆర్ఎస్ వ్యవస్థపై పడింది. నక్సల్ ప్రభావంకల్గిన ఏ గ్రామంలోను ఒక్క నేత కూడా తాము టిఆర్ఎస్ అని చెప్పుకోవడానికి ధైర్యం చేయడం లేదు. పైపెచ్చు, పోటాపోటీలుగా తమ తమ పదవులకు రాజీనామాలు గోకి పారేస్తున్నారు. వారిని నివారించే నైతిక, రాజకీయ స్థైర్యం టిఆర్ఎస్‌లో లేదు. అట్లని ఈ పోకడను చూస్తూ వుండి పోతే, గ్రామాలలో టిఆర్ఎస్ అంతరించి పోతుంది. రేపొకవేళ ప్రభుత్వంపై పత్తిడి తేవడానికి పెద్ద ఎత్తున ఆందోళన జరపాలంటే వీలు కాదు. కార్యకర్తలు దొరకరు.

మరొక ప్రక్క విజయశాంతి మహా హడావుడి పడి పోతున్నది. తన వేషాలు, విన్యాసాలతో యువతను విశేషంగా ఆకర్షిస్తున్నామె. ఎక్కడకు వెళ్లినా ఆమెకు జనం హారతి పడుతున్నారు. అది సినిమా మోజా అని సరిపెట్టుకోలేక పోతున్నారు కెసిఆర్. విజయశాంతి రూకుడుకు కళ్లెం వేయకుంటే – టిఆర్ఎస్ కార్యకర్తలందరూ అటు పక్కవారన్న భయం ఆయనలో బలంగా వుంది. పైగా ఆమెకు నక్సలైట్ల మద్దతు లభిస్తున్నది. నక్సలైట్లకు కావలసింది – ఏదో ఒక అరాచక పరిస్థితి. అందుకు ఎవరు వుపయోగపడినా వాడుకోవడానికి వారు సందేహించరు. విజయశాంతి అట్లా దొరికింది వారికిప్పుడు.




మూడవ ప్రక్క ప్రణబ్ ముఖర్జీ, టిఆర్ఎస్‌తో ఆడుకుంటున్నాడు. ఎంత వత్తిడి చేసినా, ఎన్నిసార్లు సోనియాగాంధీకి ఫిర్యాదు చేసినా యుపిఏ తరపున తెలంగాణాపై నివేదిక ఇవ్వడానికి తొందర పడడం లేదాయన. ప్రణబ్ నివేదిక అందితే కొంతలో కొంత జనాన్ని మాయ చేయవచ్చు. యుపిఏ కేంద్రం అధికారంలో వున్న పార్టీ కాబట్టి; అది ఒక అభిప్రాయానికి వచ్చిన తర్వాత ఏదో ఒక రోజు పార్లమెంటులో బిల్లు ప్రవేశ పెట్టడం జరిగి తీరుతుందని జనాన్ని నమ్మించవచ్చు. కానీ, ప్రణబ్ ముఖర్జీ తాపీగా వ్యవహరిస్తున్నాడు. ఆ కమిటీలోని మరొక సభ్యుడు, రాష్ట్రీయ జనతాదళ్ నేత రఘువంశ్ ప్రసాద్ కూడా అదే పోకడలో వున్నాడు. వారు ఎప్పుడు నివేదిక ఇస్తారో, ఏమని ఇస్తారో అంతు పట్టడం లేదు.

ఈ చికాకులు చాలవన్నట్లు ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఒక ప్రక్క, సిపిఎం నేత బి.వి.రాఘవులు గారు మరొక ప్రక్క తెలంగాణాకు ఒప్పుకునే ప్రశ్నే లేదని పదే పదే ప్రకటనలు చేస్తున్నారు. వైఎస్‌ను అయినా, సోనియా గట్టిగా గదమాయిస్తే సర్దుకుంటాడేమో కానీ; సిపిఎం లేకుండా యుపిఏలో ఏకాభిప్రాయం ఎట్లా సాధ్యం? పార్లమెంటులో బిల్లు ఎట్లా సాధ్యం?

మొత్తం మీద నాలుగు వైపుల నుంచి, ఎనిమిది దిక్కుల నుంచి టిఆర్ఎస్ మీద, కెసిఆర్ మీద రాజకీయ వత్తిడి పెరిగిపోయింది. దాన్ని తట్టుకోవడం ఆయన తరం కావడం లేదు. అందువల్లనే ఆయన తన బాణీ మారుస్తున్నాడు. తెలం

తరువ 7వ పేజీలో

NIPPO
BATTERIES TORCHES
Get more out of Life



TÜV CERT EN ISO 9001 Certificate : 04100 5874
Technology from MATSUSHITA ELECTRIC Japan.